
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న తొలి తెలంగాణ దినపత్రిక

APTEL/2011/39851

# సామాజిక తెలంగాణ

జాతీయ దినపత్రిక epaper.samajikatelangana.in



Published from Hyderabad | సంపుటి: 14 | సంచిక: 241 | శుక్రవారం 24-04-2026 | ఎడిటర్: పి.వెంకటరమణ | పేజీలు: 12 | వెల రూ. 5/-

## ఆర్టీసీ కార్మికుల సంక్షేమమే
# మాకు ముఖ్యం

### క్షణికావేశంలో ప్రాణాలు తీసుకోవద్దు

- సీఎం రేవంత్ నేతృత్వంలోని క్యాబినెట్ భేటీ
- వివరాలు వెల్లడించిన మంత్రులు పొన్నం, శ్రీధర్ బాబు
- ఆర్టీసీ కార్మిక సంఘాల నాయకులతో నేడు డిప్యూటీ సీఎం నేతృత్వంలో చర్చలు
- పలు సూచనలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి
- కాళేశ్వరం తీర్పుపై సుప్రీంకోర్టుకు వెళ్లాలని క్యాబినెట్ నిర్ణయం

**హైదరాబాద్,సామాజిక తెలంగాణ**

ఆర్టీసీ కార్మికుల డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా ఉన్నట్లు మంత్రివర్గ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి తెలిపారని.. రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. సుదీర్ఘ క్యాబినెట్ సమావేశం తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మికులకు కీలక విజ్ఞప్తి చేశారు. కార్మికులు తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి సంబంధించి ప్రభుత్వం పూర్తిగా సానుకూలంగా ఉన్నామని వివరించారు. ఉద్యోగ భద్రతపై ఎలాంటి అపోహలు వద్దని, ఒక్క ఉద్యోగిని కూడా ప్రభుత్వం తొలగించబోదని స్పష్టం చేశారు.

-మిగతా 2 లో





## బెంగాల్లో ఇక అధికారం
# బిజెపిదే

- మే 5న దీదీ ఆట ముగుస్తుంది
- భాజపా ప్రభుత్వం పూర్తి మెజార్టీతో ఏర్పాటవుతుంది.
- చొరబాట్లను పూర్తిగా నిరోధిస్తాం
- ఎన్నికల ప్రచారంలో అమిత్ షా కీలక వ్యాఖ్యలు

**కోల్‌కతా**

పశ్చిమ బెంగాల్‌లో ఈసారి అధికారం భాజపాదేనని కేంద్ర హోంమంత్రి అమిత్ షా విశ్వాసం వ్యక్తం చేశారు. తొలి విడత పోలింగ్ ముగుస్తున్న తరుణంలో బెంగాల్‌లో తాము పూర్తి మెజార్టీతో ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్నామని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం రాగానే చొరబాట్లను పూర్తిగా కట్టడి చేస్తామని అన్నారు. ఇంతకాలం మమతా బెనర్జీ చొనబాట్లను ప్రోత్సహిస్తూ దేశ బవిష్యత్‌కు సవాల్ విసిరారని మండిపడ్డారు. హుగ్లీ జిల్లాలోని బాలాగఢ్‌లో ఏర్పాటు చేసిన రెండో విడత ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగించారు. మే 5న దీదీ ఆట ముగుస్తుంది. భాజపా ప్రభుత్వం పూర్తి మెజార్టీతో ఏర్పాటవుతుంది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ, భద్రతకు చొరబాటుదారులు హాని కలిగిస్తున్నారు. బెంగాల్ యువత ఉద్యోగాలు, పేదల రేషన్‌ను దోపిడీ చేయడంతో పాటు దేశ భద్రతను దెబ్బతీసేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఏప్రిల్ 29న (రెండో విడత ఎన్నికల్లో)

-మిగతా 2 లో

## రెండోరోజూ కొనసాగిన ఆర్టీసీ సమ్మె

- ఎక్కడిక్కడే నిలిచిపోయిన బస్సులు
- బలవంతంగా నడడిపేందుకు యత్నాలు
- పలుచోట్ల కార్మికులను అదుపులోకి తీసుకున్న పోలీసులు



**హైదరాబాద్ సామాజిక తెలంగాణ**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రెండో రోజు ఆర్టీసీ కార్మికుల సమ్మె గురువారం కూడా కొనసాగింది. ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితం కావడంతో ప్రయాణికులు నానా యాతన పడుతున్నారు. తమ న్యాయమైన హక్కుల కోసం ఉద్యమిస్తున్న ఆర్టీసీ కార్మికులపై కాంగ్రెస్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్నది. పోలీసుల పహారాలో బస్సుకు ఒక కానిస్టేబుల్‌ను పెట్టి బలవంతంగా బస్సులను నడుపాలని చూస్తున్నది. అయినప్పటికీ ఆర్టీసీ కార్మికులు

-మిగతా 2 లో

## నేటినుంచి స్కూళ్లకు
# వేసవి సెలవులు

- తిరిగి జూన్ 12న పాఠశాలలు ప్రారంభం
- ఆర్టీసీ సమ్మెతో గ్రామాలకు వెళ్లలేని పరిస్థితి

2 లో



## వాంఖడేలో సీఎస్కే విజయ గర్జన..

- సొంతగడ్డపై ముంబైకి అవమానకర ఓటమి..!
- 103 రన్స్ తేడాతో ముంబై చిత్తు
- 5వ ప్లేసుకు దూసుకెళ్లిన సీఎస్కే



**న్యూఢిల్లీ**

ఐదుసార్లు ఛాంపియన్లు ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ మధ్య జరిగిన మ్యాచులో సీఎస్కే ఘన విజయం సాధించింది. ముంబైలోని వాంఖడే క్రికెట్ స్టేడియంలో ఈ మ్యాచ్ జరగ్గా.. బ్యాటింగ్, బౌలింగ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ అదరగొట్టింది. ఈ సీజన్‌లో పేలవ ప్రదర్శన చేస్తున్న ఆ జట్టు.. కీలక మ్యాచులో సత్తాచాటింది. తొలుత బ్యాటింగ్ చేసి 6 వికెట్ల నష్టానికి 207 పరుగులు చేసింది. అనంతరం ముంబైని 104 పరుగులకే కుప్పకూల్చి.. భారీ విజయం సాధించింది. రెండు పాయింట్లతో పాటు భారీగా నెట్ రన్ రేట్‌ను మెరుగుపర్చుకుంది.టార్గెట్ 208 ఉన్నప్పటికీ ఆడేది.. వాంఖడేలో కాబట్టి ముంబై ఇండియన్స్ విజయంపై ధీమాగానే ఉంది. కానీ ఇన్నింగ్స్

-మిగతా 2 లో

## తన గూడు తానే నిర్మించుకునే కప్ప



### అరుణాచల్‌లో సరికొత్త కప్ప జాతి


**న్యూఢిల్లీ: సామాజిక తెలంగాణ**

తన ఇంటిని తానే నిర్మించుకోగల అరుదైన, సరికొత్త కప్ప జాతిని అరుణాచల్ ప్రదేశ్‌లో సైంటిస్టులు కనుగొన్నారు. ఇక్కడి నామ్‌దఫా టైగర్ రిజర్వ్‌లో 'లిమ్నోనెక్టెస్ మోతీజీల్' అనే అరుదైన, కోరలున్న కప్పను గుర్తించారు. ఈ జాతి కప్పలు భూమి లోపల గూళ్లు కట్టుకుంటాయి.

-మిగతా 2 లో

# కుబేర భారతం

- ఐదేండ్లలో 313 బిలియనీర్లకు చేరొచ్చు
- ప్రస్తుతం 207 మంది సంపన్నులు
- నైట్‌ఫ్రాంక్ రిపోర్ట్ విడుదల



**న్యూఢిల్లీ సామాజిక తెలంగాణ**

దేశంలో అధిక ధరలతో సామాన్యుల ఆదాయాలు హరించుకుపోతుంటే.. మరోవైపు అపర కోటీశ్వరులు భారీగా పెరుగుతున్నారు. ప్రపంచవ్యా ప్తంగా భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, వడ్డీరేట్ల పెంపు భయాలు, ఆర్థిక అసమానతలు ఉన్నప్పటికీ ప్రపంచవ్యాప్తంగా సంపన్నులు అమాంత పెరుగుతున్నారని అంతర్జాతీయ ప్రాపర్టీ కన్సల్టెంట్ నైట్ ఫ్రాంక్ తాజాగా ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. ఈ రిపోర్ట్ ప్రకారం..

-మిగతా 2 లో

## బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో
# భాజపాదే విజయం

- మే4న రాష్ట్రమంతా మిఠాయిలు పంచుతాం
- ప్రశాంత వాతారణంలో ఎన్నికలు జరగడం విశేషం
- నదియాలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ



**కోల్‌కతా,**

బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా తప్పకుండా విజయం సాధిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. మే 4న ఎన్నికల ఫలితాలు వెలువడ్డాక రాష్ట్రమంతా మిఠాయిలు పంచుతామని పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని నదియాలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. గతంలో మనం చూసుకుంటే భారీగా ఓటింగ్ జరిగిన ప్రాంతాల్లో భాజపా ఘన విజయం సాధించింది. బెంగాల్‌లో కూడా మే 4న భాజపా చరిత్ర సృష్టించనుంది. ఆ తర్వాత రాష్ట్రమంతా మిఠాయిలు పంచి వేడుక చేసుకుందాం. దాంతో పాటు ఝాల్‌ముఢీ కూడా పంచుతాం. ఈ మధ్యే నేను విన్నాను. ఝాల్‌ముఢీ కొందరికి షాక్ కొట్టించింది. అది నేను తింటే మంట మాత్రం టీఎంసీకి తగిలిందని వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. అయిదు దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్నానని, ఈ ఎన్నికల్లో మాత్రమే హింస తక్కువగా జరిగిందని పేర్కొన్నారు. ఎన్నికలు ఇంత ప్రశాంతమైన వాతావరణంలో కొనసాగడం కీలకమైన పరిణామం అన్నారు. పశ్చిబెంగాల్ లో అధికారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్ కి ఝుల్ముఢి భయంకరమైన

-మిగతా 2 లో



## ఇరాన్ నౌకలను
# కాల్చిపారేయండి

- హోర్ముజ్‌పై ట్రంప్ కీలక ఆదేశాలు
- నిర్బంధించినంత వరకూ తెరిచేది లేదు : ఇరాన్
- యుద్ధంతో పతనం దిశగా ఆర్థికవ్యవస్థ
- ఎస్‌పీ గ్లోబల్ పర్చేజింగ్ సంస్థ వెల్లడి

**వాషింగ్టన్**

అమెరికా, ఇరన్‌ల మధ్య కాల్పుల విరమణ అమల్లోనే ఉన్నా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కీలక ఆదేశాలు జారీ చేశారు. హోర్ముజ్ జలసంధిలో ఇరాన్ నౌకలు మందుపాతరలు (సిమైన్స్) అమర్చుతున్నాయని, వాటిని గుర్తించి దాడి చేయాలని అమెరికా నౌకాదళాన్ని ఆయన ఆదేశించారు. ఈ మేరకు సోషల్ ట్రూత్‌లో పోస్ట్‌చేశారు. 'హర్ముజ్ జలసంధిలో మైన్లను పెడుతున్న ఏ చిన్న పడవైనా సరే కాల్చి ధ్వంసం చేయాలని నావికా దళాన్ని ఆదేశించాను. ఈ విషయంలో ఏమాత్రం సంకోచించొద్దని చెప్పా. అమెరికా మైన్ స్వీపర్లు ప్రస్తుతం జలసంధిని క్లియర్ చేస్తున్నాయి. ఈ కార్యాచరణను మూడు రెట్లు అధిక వేగంతో కొనసాగించాలని ఆదేశిస్తున్నాను" అని పేర్కొన్నారు. అంతేకాకుండా హోర్మూజ్ జలసంధి తమ ఆధీనంలోనే ఉందని ప్రకటించారు. నౌకల రాకపోకలు అమెరికా నేవీ అనుమతితోనే జరుగుతాయని ట్రంప్ రాసుకొచ్చారు. ఇరాన్ ప్రస్తుతం తమ నాయకుడు ఎవరో తేల్చుకొనేందుకు తీవ్ర ఇబ్బంది పడుతోంద న్నారు. అమెరికా నేవీ అనుమతి లేకుండా నౌకల రాకపోకలు జరగవన్నారు. ఇరాన్ తమతో ఒప్పందానికి వచ్చేంతవరకు నిర్బంధం కోనసాగుతుందని తెలిపారు అయితే కొద్దిరోజుల క్రితం ఆయనే స్వయంగా కాల్పుల విరమణను పొడిగిస్తూ ప్రకటించిన సంగతి తెలిసిందే.

-మిగతా 2 లో

## పోటెత్తిన
# ఓటర్లు

### రికార్డ్ స్థాయిలో పోలింగ్

- 90శాతం కొట్టిన బెంగాల్ ఓటర్లు.. తమిళనాడులో 82 శాతం..
- సాయంత్రం 5 గంటలకు క్యూ లైన్లలో భారీగా ఉన్న ఓటర్లు..
- ఉదయం 7 గంటలకే ప్రారంభమైన పోలింగ్
- ఎండను సైతం లెక్క చేయకుండా భారీ సంఖ్యలో ఓటర్లు
- తొలి గంటల్లోనే ఓటు హక్కును వినియోగించుకున్న పలువురు ప్రముఖులు




**కోల్‌కతా : సామాజిక తెలంగాణ**

పశ్చిమ బెంగాల్‌లో తొలి విడత పోలింగ్ భారీ రికార్డుల్ని క్రియేట్ చేస్తోంది. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా ఓటర్లు పోలింగ్ సెంటర్ల ముందు బారులు తీరారు. సాయంత్రం 5 గంటల వరకు బెంగాల్‌లో 90 శాతం (89.93%) ఓటింగ్ నమోదైంది. చాలా మంది ఇంకా క్యూ లైన్లలో నిలిచి ఉండటంతో ఈ పోలింగ్ శాతం మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది. తొలి విడతలో భాగంగా బెంగాల్‌లో 152 స్థానాలకు గురువారం ఓటింగ్ జరిగింది.

-మిగతా 2 లో



## కాళేశ్వరంపై రెండో రోజూ సంబురాలు..

- హైకోర్టు తీర్పుతో ఆనందోత్సాహాలు
- పటాకులు కాల్చిన బీఆర్‌ఎస్ శ్రేణులు
- పలుచోట్ల క్షీరాభిషేకాలు, జలాభిషేకాలు

**హైదరాబాద్**

కాళేశ్వరంపై జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక చెల్లదని హైకోర్టు సంచలన తీర్పునివ్వడంతో రెండో రోజైన గురువారం కూడా రాష్ట్రవ్యాప్తంగా బీఆర్‌ఎస్ శ్రేణులు సంబురాలు జరుపుకొన్నాయి. ఈ సందర్భంగా పటాకులు కాల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. కేకులు కట్ చేశారు. పార్టీ అధినేత కేసీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం, జలాభిషేకాలు నిర్వహించారు. మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణంలోని చౌరస్తా వద్ద కేసీఆర్, హరీశ్‌రావు చిత్రపటాలకు బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి క్షీరాభిషేకం చేశారు. నారాయణపేట జిల్లా

-మిగతా 2 లో

# బెంగాల్లో ఇక అధికారం బిజెపిదే

మొదటి తరువాయి

కమలం గుర్తుపై ఓటేయండి. ఇది మీరు కేవలం ఎవరో ఒకరిని ఎమ్మెల్యేని చేసేందుకో, భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికో కాదు.. చొరబాటుదారుల నుంచి బెంగాల్‌కు విముక్తి కల్పించడానికి. ఎన్నికల ఫలితాలు వెలువడ్డాక బెంగాల్‌లోకి ఎవరూ చొరబడలేరు. ఇప్పటికే అక్రమ వలసదారులను భాజపా బయటకు పంపిస్తోందని అన్నారు. మరోవైపు, బెంగాల్‌లో జరుగుతున్న తొలి విడత ఎన్నికల్లో భారీగా పోలింగ్ నమోదైంది. మధ్యాహ్నం 3గంటల సమయానికి 78.77శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. మొత్తం 16 జిల్లాల పరిధిలోని 152 నియోజకవర్గాల్లో ఈ రోజు ఉదయం 7గంటలకు పోలింగ్ మొదలైన విషయం తెలిసిందే. చివరి వార్తలు అందేసరికి బెంగాల్లో 79శాతం ఓటింగ్ నమోదైనట్లు తెలుస్తోంది.

# నేటినుంచి స్కూళ్లకు వేసవి సెలవులు

- తిరిగి జూన్ 12న పాఠశాలలు ప్రారంభం
- ఆర్టీసీ సమ్మెతో గ్రామాలకు వెళ్లలేని పరిస్థితి

హైదరాబాద్,



తెలంగాణలోని పాఠశాల విద్యార్థులకు వేసవి సెలవుల సందడి మొదలైంది. పెరుగుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. గురువారం 23తో ప్రస్తుత విద్యా సంవత్సరం అధికారికంగా ముగిసింది. శుక్రవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు వేసవి విరామం ప్రారంభం కానుంది. ప్రభుత్వ క్యాలెండర్ ప్రకారం, ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు సెలవులు కొనసాగుతాయి. దాదాపు 50 రోజుల సుదీర్ఘ విరామం తర్వాత, జూన్ 12న పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతాయి. సాధారణంగా ఏప్రిల్ నెలాఖరు వరకు తరగతులు నిర్వహించేవారు, కానీ ఈసారి ఎండలు తీవ్రమవుతుండటంతో విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తుగానే సెలవులు ప్రకటించారు. విద్యా సంవత్సరం చివరి రోజైన గురువారంతో తరగతులు ముగియనుండటంతో, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టరేట్ ఒక ముఖ్యమైన ఆదేశాన్ని జారీ చేసింది. అన్ని ప్రభుత్వ స్కూళ్లు, మోడల్ స్కూళ్లు , కేజీబీవీలలో 'తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల సమావేశం' నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశాల్లో విద్యార్థుల ప్రగతి నివేదికలను అందజేయడమే కాకుండా.. వేసవి కాలాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలో చర్చించారు. వరుస పరీక్షల ఒత్తిడి తర్వాత విద్యార్థులకు ఈ 50 రోజుల సెలవులు గొప్ప ఉపశమనాన్ని ఇస్తాయి. అయితే ఎండలు ఎక్కువగా ఉన్నందున, పిల్లలు బయట తిరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. మొత్తానికి సందడి, కేరింతల మధ్య పిల్లల వేసవి విడిది రేపటి నుంచే ప్రారంభం కాబోతోంది. అయితే ఆర్టీసీ సమ్మెతో గ్రామాలకు వెళ్లాలనుకున్న వారికి తీవ్రనిరాశ ఎదురయ్యింది. సమ్మెతో ఊళ్లకి వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. సమ్మె ముగిస్తేనే ఎక్కడికైనా వెళ్లడానికి అవకాశం ఉంటుంది.

# వాంఖడేలో సీఎస్కే విజయ గర్జన..

మొదటి తరువాయి

ప్రారంభమైన కాసేపటికే ముంబై పీకల్లోతు కష్టాల్లో పడింది. రోహిత్ శర్మ గైర్హాజరీలో తుది జట్టులోకి వచ్చిన దానిష్ మలేవర్ (0) మరోసారి నిరాశపరిచాడు. సూపర్ ఫామ్‌లో ఉన్న నమన్ ధీర్ (0), క్వింటన్ డికాక్ (7) సైతం తొలి 3 ఓవర్లలోనే పెవిలియన్ చేరిపోయారు. దీంతో 11 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి.. ముంబై పీకల్లోతు కష్టాల్లో పడింది.సూర్యకుమార్ యాదవ్ (30 బంతుల్లో 36 రన్స్), తిలక్ వర్మ (29 బంతుల్లో 37 రన్స్) ఎక్కువ సేపు క్రీజులో ఉన్నా.. ధాటిగా రన్స్ చేయలేకపోయారు. ఆఖర్లో భారీ షాట్లకు ప్రయత్నించి ఔటై పోయారు. హార్దిక్ పాండ్యా (1), షెర్ఫాన్ రూథర్ ఫోర్డ్ (0) కూడా విఫలం కావడంతో ముంబై ఓటమి ఖరారైపోయింది. చివరకు ముంబై ఇండియన్స్.. సరిగ్గా 19 ఓవర్లలో 104 పరుగులకు ఆలౌట్ అయింది. దీంతో ముంబై ఇండియన్స్‌పై చెన్నై సూపర్ కింగ్స్.. 103 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఐపీఎల్‌లో పరుగుల పరంగా సీఎస్కేకు ఇదే అతిపెద్ద విజయం కావడం గమనార్హం.ఈ మ్యాచ్ విజయంతో చెన్నై సూపర్ కింగ్స్ ఈ టోర్నీలో మూడో గెలుపును రుచి చూసింది. 103 పరుగుల తేడాతో గెలవడంతో భారీగా నెట్ రన్ రేట్ కూడా దక్కింది. దీంతో పాయింట్స్ టేబుల్‌లో సీఎస్కే.. 8వ ప్లేసు నుంచి 5వ స్థానానికి ఎగబాకింది. ముంబై ఇండియన్స్.. ఏడు మ్యాచులలో కేవలం 2 విజయాలు మాత్రమే సాధించింది. 8వ ప్లేసులో నిలిచింది.

# కుబేర భారతం

మొదటి తరువాయి

దేశంలోని బిలియనీర్ల సంఖ్య రాబోయే ఐదేండ్లలో 51 శాతం పెరిగి 313కు చేరుకోనుంది. 2026 ప్రారంభంలో 207గా ఉన్న ఈ సంఖ్య.. 2031 నాటికి భారీగా పెరగనుంది. ఈ వృద్ధి రేటు ప్రపంచ ఆర్థిక శక్తులైన చైనా (20 శాతం), అమెరికా (12 శాతం) కంటే ఎంతో ఎక్కువగా ఉండటం గమనార్హం. కేవలం బిలియనీర్లే కాకుండా సుమారు రూ.250 కోట్ల కంటే ఎక్కువ ఆస్తి ఉన్న అల్ట్రా రిచ్ వ్యక్తుల సంఖ్య కూడా మన దేశంలో 25,217కు చేరుకుంటుందని ఈ నివేదిక అంచనా వేస్తోంది. ప్రస్తుతం ప్రపంచ బిలియనీర్లలో భారత్ వాటా 6.7 శాతంగా ఉండగా.. 2031 నాటికి ఇది 8 శాతానికి పెరుగుతుందని అంచనా. ఇప్పటికే 914 మంది బిలియనీర్లతో అమెరికా, 485 మందితో చైనా మొదటి రెండు స్థానాల్లో ఉండగా, 207 మందితో భారత్ ప్రపంచంలోనే మూడవ స్థానంలో నిలిచింది. గడిచిన ఐదేండ్లలో సగటున ప్రతి రోజూ 89 మంది అల్ట్రారిచ్ జాబితాలో చేరారు. సాధారణంగా 30 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.250కోట్లు) కంటే ఎక్కువ నికర సంపద కలిగిన వారిని అల్ట్రా రిచ్‌గా పిలుస్తారు. 2021లో ప్రపంచవ్యాప్తంగా ఈ అల్ట్రా రిచ్ వ్యక్తుల సంఖ్య 5.51లక్షలుగా ఉండగా.. ప్రస్తుతం 7,13,626కు పెరిగింది. కాగా.. భారత్‌లో ప్రస్తుతం 19,877 అల్ట్రా రిచ్ వ్యక్తులు ఉండగా.. వచ్చే ఐదేండ్లలో ఈ సంఖ్య 25,217కు చేరనుంది. ఈ జాబితాలో భారత్ ప్రపంచవ్యాప్తంగా ఆరో స్థానంలో ఉంది. ధనవంతులు తమ సంపదను కేంద్రీకరించడానికి రియల్ ఎస్టేట్‌ను ప్రధాన మార్గంగా ఎంచుకుంటున్నారు. ప్రతి అత్యంత ధనవంతుడు సగటున 3.7 నివాసాలను కలిగి ఉన్నాడు. వారి మొత్తం సంపదలో 21 శాతం వాటా కమర్షియల్ రియల్ ఎస్టేట్‌లోనే ఉంది. దేశంలో ఒకవైపు బిలియనీర్ల సంఖ్య పెరుగుతుంటే.. మరోవైపు సామాన్యుడి ఆదాయాలు ద్రవ్యోల్బణం దెబ్బకు కరిగిపోతున్నాయి. నివాస స్థలాల ధరలు పెరగడం వల్ల ప్రధాన నగరాల్లో సాధారణ ప్రజల కొనుగోలు శక్తి తగ్గుతోంది. దేశ వృద్ధి రేటు గణాంకాల్లో కనిపిస్తున్నప్పటికీ దాని ఫలాలు అట్టడుగు వర్గాలకు అందడం లేదని ఆర్థిక విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సంపద కేవలం కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతమవ్వడం వల్ల సమాజంలో ఆర్థిక అంతరాలు మరింత పెరుగుతున్నాయని అనేక రిపోర్టులు వెల్లడిస్తున్నాయి.

# ఇరాన్ నౌకలను కాల్చిపారేయండి

మొదటి తరువాయి

కాని ట్రంప్ నుంచే దాడి చేయలంటూ ఆదేశాలు రావడం గమనార్హం. మరోవైపు అమెరికా నిర్బంధం కొనసాగుతున్నంత కాలం హార్మూజ్ జలసంధిని తెరిచే ప్రసక్తే లేదని ఇరాన్ స్పష్టం చేసింది. ఇప్పటికే ఈ యుద్ధంతో హార్మూజ్ జలసంధి ఉద్రిక్త ప్రాంతంగా మారిపోయింది. అలాగే ఇరాన్ సముద్రంలో అమర్చిన సిమైన్స్ తీయడం అంత సులభం కాదని, వాటిని తీసేందుకు కనీసం 6 నెలల సమయం పడుతుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. అయితే 35 కి.మీ వెడల్పు ఉండే హార్మూజ్ జలసంధి కోసం అగ్రరాజ్యం అల్లాడిపోవడం, అనేక దేశాల్లో చమురు ధరలుపై ప్రభావం పడటం ఈ జలసంధి ప్రాముఖ్యతను తెలుపుతుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు..

# ఆర్టీసీ కార్మికుల సంక్షేమమే మాకు ముఖ్యం

మొదటి తరువాయి

కార్మికుల సంక్షేమం, ప్రయాణికుల సౌకర్యం, సంస్థ పరిరక్షణ ప్రకారమే పనిచేస్తున్నామని, క్యాబినెట్ లో మంత్రులంతా కార్మికులకు అనుకూలంగా చర్చించారన్నారు. కాగా, ఆర్టీసీలో పనిచేసే ప్రతి కార్మికుడికి మంత్రి శ్రీధర్ బాబు కూడా కీలక విజ్ఞప్తి చేశారు. కార్మికుల సమస్యలు, ధర్నాలపై క్యాబినెట్ లో కీలకంగా చర్చించామని తెలిపారు. కార్మికులు సంయమనంతో ఉండాలని విజ్ఞప్తి చేశారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తప్పకుండా చర్యలు చేపడుతుందన్నారు. అంతవరకూ ఎలాంటి తొందరపాటు చర్యలకు పాల్పడవద్దని, ఎవ్వరూ ప్రాణాలు తీసుకోవద్దని కోరారు. ఇలాంటి ఆలోచనలు చేయవద్దన్నారు.

కష్టపడి రాష్ట్రాన్ని సాధించుకున్నది ఇలా ఆత్మహత్యలు చేసుకునేందుకు కాదన్న విషయం గుర్తుంచుకోవాలని, క్షణికావేశంతో కుటుంబాలకు అన్యాయం చేయవద్దన్నారు. ప్రజాపాలన ప్రభుత్వంపై నమ్మకం ఉంచాలని కోరారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలోని మంత్రుల బృందం నేడు శుక్రవారం ఆర్టీసీ కార్మిక సంఘాల నాయకులను చర్చలకు ఆహ్వానించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. కార్మికుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని సీఎం స్పష్టం చేశారు. ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మె నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో తెలంగాణ క్యాబినెట్ సమావేశం గురువారం మధ్యాహ్నం 3 గంటలకు మొదలై సాయంత్రం వరకు భేటీ అయింది. రాష్ట్రంలోని తాజా పరిణామాలతో



పాటు ఆర్టీసీ సమ్మె సహా పలు కీలక అంశాలపై మంత్రివర్గం హాట్ హాట్ గా చర్చించింది. కాళేశ్వరంపై హైకోర్టు తీర్పు, ఆర్టీసీ కార్మికుల సమ్మె ప్రభుత్వంలో విలీనం అంశాలపై చర్చించారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు, ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం అమలుతో పాటు నీటిపారుదల ప్రాజెక్టుల అంశాలు, గవర్నర్ కోటా ఎమ్మెల్సీలపై చర్చించినట్లు చెబుతున్నారు. అలాగే ఫిట్ మెంట్, పెండింగ్ డీఏలు, యాసంగి ధాన్యం, మొక్కజొన్నల సేకరణపై క్యాబినెట్ లో చర్చ జరిగిందని తెలుస్తోంది. కాగా రాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోనే కీలక ప్రకటన చేశారు. గురువారం నాటి క్యాబినెట్ భేటీలో ఆర్టీసీ సమ్మెపై చర్చ జరిగిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. ఆర్టీసీ కార్మికులు ఎలాంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రాణాలు తీసుకోవడం వల్ల సమస్య పరిష్కారం కాదని.. కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో దృష్టి పెట్టిందని సీఎం ప్రకటించారు.

**కాళేశ్వరం తీర్పుపై సుప్రీంకోర్టుకు తెలంగాణ ప్రభుత్వం**

కాళేశ్వరం ప్రాజెక్టు తీర్పు నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ అంశంపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కాళేశ్వరం తీర్పును సవాలు చేస్తూ స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయాలని ఏజీకి సర్కార్ నిర్ణయించింది. ఇప్పటికే న్యాయ విభాగంతో చర్చలు పూర్తయ్యాయని, తదుపరి చర్యలకు సిద్ధమవుతున్నట్లు క్యాబినెట్ వర్గాలు తెలిపాయి. ప్రాజెక్టుకు సంబంధించిన వివిధ అంశాలపై న్యాయస్థానంలో పూర్తి వివరాలు సమర్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ పరిణామం రాష్ట్ర రాజకీయాల్లోనూ, పాలనా వర్గాల్లోనూ చర్చనీయాంశంగా మారింది. కాగా, కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై విచారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ పై దాఖలైన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు వెల్లడించిన సంగతి తెలిసిందే. కమిషన్ సమర్పించిన నివేదిక ఆధారంగా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్, మాజీ ఐఏఎస్ ఎస్.ఏ జోషిలపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ప్రభుత్వాన్ని ఆదేశించింది. అంతేకాకుండా, జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణలో పలు నిబంధనలు పాటించలేదని హైకోర్టు అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో కమిషన్ నివేదిక ఆధారంగా ముందస్తు చర్యలు చేపట్టరాదని స్పష్టం చేసింది.


# రెండోరోజూ కొనసాగిన ఆర్టీసీ సమ్మె

మొదటి తరువాయి

తెల్లవారుజాము నుంచే బస్సుల వద్దకు చేరి ఒక్క బస్సును కూడా కదలనీయలేదు. పోలీసులు బలవంతంగా ఆర్టీసీ కార్మికులను అరెస్ట్ చేసినా ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారు. బస్సులు లేకపోవడంతో ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్న ప్రజలను ఇష్టారాజ్యంగా దోచుకుంటున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో ప్రయాణికులు అధిక ధరలు చెల్లించ ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొంది. మెదక్ ఆర్టీసీ డిపో నుంచి ఈరోజు తెల్లవారుజామున బస్సులు నడిపేందుకు ఆర్టీసీ అధికారులు ప్రయత్నం చేయగా కార్మికులు అడ్డుకోవడంతో పోలీసులు వారిని అరెస్టు చేశారు. గురువారం తెల్లవారుజామున ఆర్టీసీ అధికారులు పోలీసు బందోబస్తు మధ్య బస్సులు నడిపేందుకు డిపో నుంచి బస్టాండ్ వరకు బస్సులు తీసుకురాగా కార్మికులు సమాచారం తెలుసుకొని భారీ సంఖ్యలో చేరుకొని అడ్డుకున్నారు. ఆర్టీసీ బస్సులను అడ్డుకోవడంతో పోలీసులు కార్మికులను బలవంతంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 9డిపోల్లో 600 వందల బస్సులు నిలిచి పోయాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా సమ్మె కొనసాగుతున్నది. కామరెడ్డి జిల్లాలో ఆర్టీసీ కార్మికుల టెంట్‌ను పోలీసులు తొలగించడంతో వివాదం చోటు చేసుకుంది. ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా రెండో రోజు బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. సిద్దిపేట జిల్లాలోని సిద్దిపేట, హుస్నాబాద్, దుబ్బాక, గజ్వేల్ డిపోల ఎదుట ఆర్టీసీ కార్మికులు డిపోల ఎదుట ధర్నా చేపట్టారు. నల్లగొండ, సూర్యాపేట జిల్లాలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులతో బస్సులు నడుపాలని చూడగా ఆర్టీసీ కార్మికులు అడ్డుకున్నారు. మహబూబా బాద్ జిల్లాలో ఆర్టీసీ కార్మికులపై పోలీసుల అత్యుత్సాహం ప్రదర్శించారు. రెండో రోజు సమ్మె కొనసాగు తుండగా తొర్రూరు డిపో వద్ద భారీగా పోలీసు బలగాలను మోహరించారు. విధులకు రాని 21 మంది కార్మికులపై కేసు నమోదు చేశారు. సమ్మెలో పాల్గొనేందుకు డిపో వద్దకు వస్తున్న కార్మికులను పోలీసులు అరెస్టు చేశారు. ఆర్టీసీ ఉద్యోగులను అరెస్ట్ చేసి కేసులు నమోదు చేయడంపై ఉద్యోగ సంఘాల నేతలు మండిపడుతున్నారు. తక్షణమే వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# పోటెత్తిన ఓటర్లు

మొదటి తరువాయి




బెంగాల్‌లో మొత్తం అసెంబ్లీ నియోజకవర్గాలు 294 కాగా, రెండోదైన చివరి విడత పోలింగ్ 142 స్థానాలకు ఏప్రిల్ 29న జరుగుతుంది. పోలింగ్ సరళిని చూస్తే అధికార తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ), ప్రతిపక్ష బీజేపీకి మధ్య హోరాహోరీ పోరు జరిగినట్లు తెలుస్తోంది. బెంగాల్ మొదటి విడత ఎన్నికల్లో 1478 మంది అభ్యర్థులు పోటీ చేశారు. బెంగాల్ ఎన్నికల్లో మరోవైపు హింస చెలరేగింది. ముర్షిదాబాద్‌లో టీఎంసీ కార్యకర్తలు ఏయూజేపీ పార్టీ చీఫ్ హుమాయున్ కబీర్‌పై దాడులు చేశారు. సిలిగురిలో టీఎంసీ, బీజేపీ కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగింది. కుమార్‌గంజ్‌లో బీజేపీ అభ్యర్థి సువేందు సర్కార్‌పై టీఎంసీ గుండాలు దాడికి పాల్పడ్డారు. మరోవైపు, ఈ ఓటింగ్ చూస్తే ఎన్ఆర్సీ ప్రక్రియ, ఓట్ల తొలగింపుపై ప్రజల కోపాన్ని సూచిస్తోందని ఇది టీఎంసీకి అనుకూలమే అని సీఎం మమతా బెనర్జీ కామెంట్ చేసింది. మరోవైపు, మే 4 టీఎంసీకి గుడ్ బై అంటూ బీజేపీ చెబుతోంది. మరోవైపు, తమిళనాడులో ఒకే విడతలో మొత్తం 234 స్థానాలకు ఓటింగ్ జరిగింది. సాయంత్రం 5 గంటల వరకు ఆ రాష్ట్రంలో 82.24 శాతం ఓటింగ్ నమోదైంది. గంటగంటకు పోలింగ్ పెరుగుతుండటంతో అధికార వ్యతిరేక ఓటింగ్ నమోదవుతున్నట్లు రాజకీయ నిపుణులు చెబుతున్నారు. తమిళనాడులో అధికార డీఎంకే, ప్రతిపక్ష అన్నాడీఎంకేతో పాటు విజయ్ టీవీకే పార్టీల మధ్య త్రిముఖ పోరు నెలకొంది. ఎండల్ని లెక్కచేయకుండా తమిళ ప్రజలు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# తన గూడు తానే నిర్మించుకునే కప్ప

మొదటి తరువాయి



ఇది ఈ ప్రాంతంలోని ఉభయచరాల వైవిధ్యాన్ని, పర్యావరణ ప్రాముఖ్యాన్ని తెలియజేస్తున్నది. గూడు కట్టుకొని దాంట్లో నివసించటమన్నది కప్పల్లో అరుదైన, సరికొత్త విషయంగా సైంటిస్టులు పేర్కొంటున్నారు.

## బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో

# భాజపాదే విజయం

మొదటి తరువాయి

షాక్ ఇచ్చిందని ప్రధాని మోడీ అన్నారు. టిఎంసి చొరబాటుదారులకు ఆశ్రయం కల్పించడం, మహా జంగల్ రాజ్ ను పోత్సహిస్తోందని మోడీ ఆరోపించారు. బెంగాల్ లో బిజెపి అధికారంలోకి వస్తే మతువా, నమశూద్ర వర్గాలకు ఆశ్రయం కల్పిస్తామని మోడీ కృష్ణానగర్లో జరిగిన ఎన్నికల ర్యాలీలో హామీనిచ్చారు.. ఈ ర్యాలీలో మోడీ ప్రసంగించారు. 'మీరు బిజెపి- ఎన్డిఎ విజయ పతాకాన్ని ఎగురవేయాలి. మే 4న బెంగాల్లో బిజెపి విజయోత్సవాలు జరుగుతాయి. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేస్తారు. ఝుల్మురిని కూడా అందజేస్తారు. ఝుల్మురి కొంతమందికి పిడుగులాంటి షాక్ ఇచ్చింది. నేను ఝుల్మురి తిన్నాను. కానీ ఆ ఝల్ (మసాలా) టిఎంసిని తాకింది' అని అన్నారు. బెంగాల్ ప్రజలు టిఎంసి పాలనను వ్యతిరేకిస్తున్నారు. 15 ఏళ్ల క్రితం కమ్యూనిస్టులను వ్యతిరేకించారు. ఇప్పుడు టిఎంసి జంగిల్ రాజ్ కి వ్యతిరేకంగా నిలబడ్డారు. దీనికి అణచివేతదారులు, అవినీతిపరులే జవాబుదారీగా ఉంటారు. మా మంత్రం సబ్కా సాథ్, సబ్కా వికాస్ అని మీకు తెలుసు. మే 4వ తేదీ తర్వాత పశ్చిమ బెంగాల్లో సుపరిపాలనకు కొత్త హామీ ప్రారంభం కానుందని అన్నారు. మతువా సమాజం, నమశ్రూద సమాజం, శరణార్థి కుటుంబాలు టిఎంసికి భయపడాల్సిన పనిలేదు. మీకు ఎవరు హానీ చేయలేరు. ఆశ్రయం, గౌరవం కోరుతూ భారతదేశానికి వచ్చిన వారందరికీ తాను అండగా నిలుస్తారని మోడీ హామీనిచ్చారు. బెంగాల్లో ఏర్పడే బిజెపి ప్రభుత్వం సిఎఎ కింద పౌరసత్వం మంజూరు చేసే పక్రియను వేగవంతం చేస్తోందని మోడీ అన్నారు. దేశంలోని ప్రతి భారత పౌరుడికి దక్కాల్సిన ప్రతి హక్కు, ప్రయోజనం మీకు లభిస్తుందని మోడీ హామీనిచ్చారు. నేడు బెంగాల్లో మొదటి దశ ఎన్నికలు జరుగుతున్నాయి. నేడు తమిళనాడులో కూడా జరుగుతున్నాయి. ఓటర్లందరికీ శుభాకాంక్షలు. ఈసారి ప్రతి ఒక్కరూ కొత్త ఓటింగ్ రికార్డులు సృష్టించాలని మోడీ ఓటర్లను కోరారు. బెంగాల్ లో గత 50 ఏళ్లలో హింసను కనిష్ట స్థాయికి పరిమితం చేసిన మొదటి ఎన్నిక ఇదే అని మోడీ చెప్పారు. లేకపోతే, ఇక్కడ ప్రతి వారం ఎవరో ఒకరిని ఉరితీయడం, దానిని ఆ తర్వాత ఆత్మహత్యగా ఛ్రితీకరించడం చేసేవారు. ఒకరకమైన గూండాల పాలన ప్రబలింది. ప్రజాస్వామ్య స్ఫూర్తిని మరోసారి నిలబెట్టినందుకు ఎన్నికల సంఘానికి తాను హృదయపూర్వక అభినందలు తెలిపారు.

# కాళేశ్వరంపై రెండో రోజూ సంబురాలు..

మొదటి తరువాయి



కొత్తపల్లి మండల కేంద్రంలో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకొన్నారు. కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండల కేంద్రంలోని డీ8 కెనాల్ వద్ద కాళేశ్వర జలాలతో కేసీఆర్ చిత్రపటానికి బీఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు గూడూరి సురేశ్ అభిషేకం చేశారు. మహబూబాబాద్ జిల్లా గార్ల మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేసీఆర్ చిత్రపటానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షీరాభిషేకం చేశారు. మంచిర్యాల జిల్లా చెన్నూర్‌లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సంబురాలు నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో పటాకులు కాల్చారు.

# ప్రకృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత
# దక్కన్ హెరిటేజ్ అకాడమీ చైర్మన్ మణికొండ వేద కుమార్

**బషీర్ బాగ్, ఏప్రిల్ 23 (సామాజిక తెలంగాణ) :** ప్రకృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని గాలి, నీరు, భూమి వంటి సహజ వనరులను కాపాడటం మన కర్తవ్యం గా భావించి ప్రతి వ్యక్తి కనీసం ఒక మొక్కను నాటి, దాన్ని సంరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు పచ్చని వారసత్వాన్ని అందించాలని దక్కన్ హెరిటేజ్ అకాడమీ చైర్మన్, బాలారణ్య ( సంప్రదాయ వ్యవసాయ క్షేత్రం) వ్యవస్థాపకులు మణికొండ వేద కుమార్ పిలుపునిచ్చారు. ఎర్త్ డే సందర్భంగా దక్కన్ హెరిటేజ్ అకాడమీ చైర్మన్, బాలారణ్య ( సంప్రదాయ వ్యవసాయ క్షేత్రం) వ్యవస్థాపకులు మణికొండ వేద కుమార్ ప్రజ్ఞాపూర్‌లోని బాలారణ్య నేచర్ సెంటర్‌లో పర్యావరణ పరిరక్షణ పట్ల తన అంకితభావాన్ని మరోసారి ప్రతిష్ఠాత్మకంగా వ్యక్తం చేశారు.నేచర్ సెంటర్ ద్వారా వేద కుమార్ సాంప్రదాయ వ్యవసాయ,



ప్రకృతి సంరక్షణను సమన్వయ పరుస్తూ, "ప్రతి రోజు ఎర్త్ డే" అనే భావనతో నిరంతర సేవలను అందిస్తున్నారు. ప్రకృతితో అనుబంధాన్ని పెంపొందించుకోవడం, జీవరాశులతో మమేకమవడం ఆయన జీవన విధానంలో కీలక భాగంగా నిలిచింది.ఆయన తన వ్యవసాయ క్షేత్రంలో పెంచుతున్న చెట్లను ప్రేమతో కౌగిలించుకుని, వాటితో సంభాషిస్తూ ప్రకృతిపై తన ఆప్యాయతను వ్యక్తం చేశారు. చెట్లతో పాటు పశువులు ,జంతువులతో కూడా అనుబంధాన్ని పెంపొందిస్తూ, వాటికి అవసరమైన ఆహారాన్ని అందించి జీవరాశుల పట్ల ప్రేమను ప్రతిఫలింపజేశారు. ఎర్త్ డే కార్యక్రమంలో భాగంగా, వ్యవసాయ కూలీలతో కలిసి అనేక రకాల మొక్కలను నాటారు. కూలీలతో సమానంగా పనిచేస్తూ, వారి నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా సమిష్టి కృషికి ప్రాధాన్యతనిస్తున్నారు.బాలరాణ్య అభివృద్ధి దిశగా పలు రకాల వృక్షాలను నాటడం ద్వారా పర్యావరణ సంరక్షణలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు.

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని
## పురస్కరించుకుని ఎన్ఎమ్డీసీ ఘనంగా వేడుకలు జరుపుకుంది

**హైదరాబాద్, 14 ఏప్రిల్ 2026:** భారతదేశంలోనే అతిపెద్ద ఇనుప ఖనిజ ఉత్పత్తి సంస్థ అయిన ఎన్ఎమ్డీసీ, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని హైదరాబాద్‌లోని తన కార్పొరేట్ కార్యాలయంలో, అలాగే దేశవ్యాప్తంగా ఉన్న తన అన్ని ప్రాజెక్ట్ ప్రదేశాలలో ఘనంగా జరుపుకుంది. ఈ వేడుకలకు ఎన్ఎమ్డీసీ సీఎమ్డీ శ్రీ అమితావా ముఖర్జీ నేతృత్వం వహించారు. ఆయనతో పాటు డైరెక్టర్ (టెక్నికల్) శ్రీ వినయ్ కుమార్; డైరెక్టర్ (ప్రొడక్షన్) శ్రీ జయదీప్ దాస్‌గుప్తా; డైరెక్టర్ (ఫైనాన్స్) శ్రీ అనురాగ్ కపిల్ సహా సీనియర్ నాయకత్వం, ఉద్యోగులతో కలిసి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించారు. ఎన్ఎమ్డీసీ హెచ్ఓ ఎస్సీ/ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, ఎగ్జిక్యూటివ్‌లు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఎన్.ఎం.డిసి హెచ్ ఓ ఎస్ సి అండ్ ఎస్ టి ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీ బి. హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి శ్రీమతి సి. అన్నపూర్ణ, మరియు వారి కార్యవర్గ సభ్యులతో కలిసి ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేయడంలో కీలక పాత్ర పోషించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి చిత్రపటానికి దీప ప్రజ్వలన మరియు పూలమాల వేయడంతో ఈ స్మారక కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం, ఆయన జీవితానికి మరియు దార్శనికతకు నివాళు



లర్పిస్తూ ప్రార్థన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎన్.ఎం.డిసి జవీణ శ్రీ అమితావా ముఖర్జీ మాట్లాడుతూ, ""స్వేచ్ఛ, సమానత్వం మరియు సౌభ్రాతృత్వం' అనేవి వేర్వేరు ఆదర్శాలు కాదని, అవి మన ప్రజాస్వామ్యాన్ని తీర్చిదిద్దాల్సిన ఒక జీవన విధానమని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మనకు గుర్తు చేశారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న నేటి ప్రపంచంలో ఆయన మాటలు ప్రగాఢమైన ప్రాసంగికతను కలిగి ఉన్నాయి. సమ్మిళితంగా, సమానంగా అభివృద్ధిని సాధించడం ద్వారానే నిజమైన పురోగతి సాధ్యమని అవి మనకు గుర్తుచేస్తాయి. ఎన్.ఎం.డిసి లో మేము గౌరవం, న్యాయం మరియు ఉమ్మడి పురోగతి మన భవిష్యత్ మార్గాన్ని నిర్దేశించే సంస్కృతిని పెంపొందించడం ద్వారా ఈ ఆదర్శాలను నిలబెట్టడానికి కట్టుబడి ఉన్నాము" అని నొక్కి చెప్పారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యొక్క శాశ్వత ఆదర్శాల స్ఫూర్తితో, ఆయన దార్శనికతకు అనుగుణంగా సమ్మిళిత, సమానత్వ సమాజాన్ని నిర్మించడానికి తమ దృఢ నిబద్ధతను ఎన్.ఎం.డిసి పునరుద్ఘాటించింది. ఈ వేడుకలు ఉత్సాహభరితమైన సాంస్కృతిక కార్యక్రమంతో ముగిశాయి. అనంతరం, విద్యను మరియు సమాన అవకాశాలను ప్రోత్సహించడంపై ఎన్.ఎం.డిసి యొక్క నిరంతర దృష్టిని ప్రతిబింబిస్తూ పిల్లలకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు.

# మత్తుకు దూరంగా ఉంటేనే
# కుటుంబాల మనుగడ సాధ్యం

**- ప్రొఫెసర్ డా. బీనా చింతలపూరి**

**హైదరాబాద్, ఏప్రిల్ 22, సామాజిక తెలంగాణ:-** సమాజంలో పెరుగుతున్న మత్తు పదార్థాల వ్యసనాలపై అవగాహన కల్పించి, బాధితుల్లో మానసిక దృఢత్వాన్ని పెంపొందించేందుకు ఉద్దేశించిన 'ఇర్తికా రీబిల్డింగ్ లైవ్స్ బియాండ్ అడిక్షన్' పేరుతో ఒకరోజు శిక్షణా కార్యక్రమం బుధవారం హైదరాబాద్ లోని రీజినల్ సెంటర్ ఫర్ అర్బన్ అండ్ ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్లో విజయవంతంగా నిర్వహించారు. గౌరవ తెలంగాణ గవర్నర్ కార్యాలయం, ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన సహాయం సైకాలజికల్ కౌన్సెలింగ్ సెంటర్, సేవ్ ఎర్త్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సైకాలజిస్ట్ డా. బీనా చింతలపూరి మాట్లాడుతూ, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటేనే వారి భవిష్యత్తు ప్రకాశవంతంగా ఉంటుందని తెలిపారు. మత్తు వ్యసనాలు వ్యక్తిగత జీవితం మాత్రమే కాకుండా కుటుంబాలు, సమాజంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతాయని ఆమె పేర్కొన్నారు. వ్యసనాలకు బానిసైన వారిని తిరిగి సాధారణ జీవితంలోకి తీసుకురావడానికి, కౌన్సెలింగ్ కీలక పాత్ర పోషిస్తాయని ఆమె




వివరించారు. సరూర్ నగర్ పరిసర ప్రాంతాల నుండి శిక్షణలో పాల్గొన్న మహిళా సంఘాల ప్రతినిధులు బాధిత కుటుంబాల సభ్యులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అవగాహన, శిక్షణా కార్యక్రమాలు ఎప్పుడే చేపట్టాల్సింది. కొన్ని కుటుంబాలు కొందరిని కోల్పోయేవి కావని ఇప్పటికైనా సమాజ మార్పు కోసం బీనా మేడం ఆధ్వర్యంలో పనిచేస్తున్న సేవ్ ఎర్త్ ఫౌండేషన్ తో కలిసి కృషి చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డా. బీనా చింతలపూరి మార్గనిర్దేశంలో టీమ్ సభ్యులు అభిక్షిత్, మాన్సి, వైభవ్ లు విద్యార్థులకు శిక్షణా సెషన్లు నిర్వహించి వ్యసనాల నివారణ, మానసిక దృఢత్వం పెంపొందించే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ టి సురేందర్, సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ప్రోగ్రాం ఆఫీసర్ శివకృష్ణ, టెక్నికల్ డైరెక్టర్ నీలం సురేష్, కె మమత, మారి వెంకన్న, జనని మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. భవిష్యత్తు తరాల బాగుకోసం మహిళా సంఘాల ప్రతినిధులు సమాజంలో కౌన్సెలింగ్ అండ్ వెల్నెస్ సేవల ద్వారా వ్యసనాల బారిన పడిన బాధితులకు అండగా నిలిచి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో తమ వంతు పాత్ర పోషించాలని డా. బీనా చింతలపూరి ఆకాంక్షించారు.

## దుబాయ్‌లో గుండెపోటుతో యువకుడు మృతి




**జగిత్యాల, సామాజిక తెలంగాణ జిల్లా ప్రతినిధి**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన చెప్పాల నాగయ్య (తండ్రి రాజ గంగారం) దుబాయ్‌లో గుండెపోటుతో మృతిచెందడం తీవ్ర విషాదాన్ని కలిగించింది. ఈ విషయం కుటుంబ సభ్యులు గ్రామ సర్పంచ్ బాస శ్రావణ్‌కు తెలియజేయగా, ఆయన ద్వారా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-కన్వీనర్ కట్ట మనోజ్ యాదవ్‌కు సమాచారం అందింది. ఈ నేపథ్యంలో కట్ట మనోజ్ యాదవ్, తెలంగాణ గల్ఫ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గంగుల మురళీధర్ రెడ్డి కలిసి సమస్యను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. సమాచారం అందిన వెంటనే స్పందించిన అధికారులు, హైదరాబాద్ విమానాశ్రయం నుండి మృతుని స్వగ్రామం తిమ్మాపూర్ వరకు ఉచిత అంబులెన్స్ సౌకర్యం కల్పించారు. అత్యవసర సమయంలో స్పందించిన అధికారుల చర్యలు బాధిత కుటుంబానికి అండగా నిలిచాయి.

## పట్టుదలకు మారుపేరు భగీరథ మహర్షి.





**సామాజిక తెలంగాణ వనపర్తి మండల్ న్యూస్ ప్రతినిధి.**

ఆ మహర్షి పేరు మీద మిషన్ భగీరథ పథకం రూపకల్పన చేసిన కె.సి.ఆర్ కె.సి.ఆర్ హయాములో మహాత్ముల జయంతిలు ప్రత్యేకంగా నిర్వహించబడ్డాయి. అవర భగీరథుడు మహర్షి భగీరథుని జయంతి సందర్భంగా మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆయన విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టుదలకు మారు పేరు భగీరథుడని కఠోర సాధనతో గంగను నేల మీదకు తెచ్చిన మహానుభావుడు భగీరథుడు అని కొనియాడారు. ప్రజల దాహార్తి తీర్చే మంచినీటి పథకానికి కె.సి.ఆర్ మిషన్ భగీరథ అని నామకరణం చేసి స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. మహనీయుల జయంతి కార్యక్రమాలకు కె.సి.ఆర్ హయాంలో ప్రత్యేక నిధులు కేటాయించి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారని అన్నారు. నివాళులు అర్పించిన వారిలో గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్ ,కౌన్సిలర్.మురళీ సాగర్,విష్ణు సాగర్,మద్రికుంట .శ్రీనివాస్, చిట్యాల.రాము తదితరులు ఉన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే

**- పోషణ పక్వాడ్‌లో తల్లులకు అవగాహన కార్యక్రమం**





**జగిత్యాల, సామాజిక తెలంగాణ జిల్లా ప్రతినిధి**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం యామాపూర్ గ్రామంలో పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా 0-6 సంవత్సరాల పిల్లల పోషణ, ఆరోగ్యం, మెదడు అభివృద్ధి అంశాలపై తల్లులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. పిల్లలలో సరైన ఆహారపు అలవాట్లు, శారీరక-మానసిక అభివృద్ధికి పోషకాహారం ఎంత ముఖ్యమో వివరించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలో ప్రీ స్కూల్ పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి, చిన్నారుల ప్రతిభను ప్రోత్సహించారు. కార్యక్రమంలో మాట్లాడిన సూపర్వైజర్ శోభారాణి అంగన్వాడి కేంద్రాల్లో ఆటలు, పాటలు, విద్యా కథల ద్వారా చిన్నారులకు ప్రాథమిక విద్య అందిస్తూ, మంచి అలవాట్లు అలవర్చుతున్నామని, సమతుల్య పోషకాహారం అందించడం ద్వారా వారి సంపూర్ణ అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగేష్, గ్రామ కార్యదర్శి నవీన్, అంగన్వాడీ టీచర్లు రోదసి, అనురాధ, లక్ష్మీ నర్సు, గర్భిణీలు, బాలింతలు మరియు తల్లులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సర్పంచ్ నల్లగొర్ల రాధ

**-గ్రామపంచాయతీ తరపున పెళ్ళికానుక అందజేత.**
**-కార్యక్రమంలో పాల్గొన్న ఉపసర్పంచ్ కేతినేని చలపతి,స్థానిక నాయకులు**
**-ఘనంగా జరిగిన అభిలేష్ వివాహ మహోత్సవ వేడుక**



తల్లాడ ఏప్రిల్ 23, సామాజిక తెలంగాణ న్యూస్ ...
తల్లాడ మండలం రేజర్ల గ్రామానికి చెందిన తెల్లబోయిన నాగేశ్వరరావు మంగమ్మ దంపతులు ప్రధమ కుమారుడు వరుడు చిరంజీవి అభిలేష్ వివాహ మహోత్సవ వేడుక గురువారం తల్లాడ స్థానిక ఆర్బి గార్డెన్స్ లో వైభవంగా జరిగింది. ఈ వివాహ మహోత్సవ వేడుకకు ఆ గ్రామ సర్పంచ్ నల్లగొర్ల రాధ,ఉపసర్పంచ్ కేతినేని చలపతిరావు, స్థానిక నాయకులు హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో, పిల్లాపాపలతో ఉన్నతమైన స్థితిలో జీవించాలని. ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. అనంతరం రేజర్ల గ్రామపంచాయతీ తరుపున వరుణికి వివాహ కానుక అందజేశారు. అనంతరం సర్పంచ్,ఉప సర్పంచ్ లు మాట్లాడుతూ మా గ్రామంలో ఎవ్వరి వివాహం జరిగిన కులమతా భేదాలు,జాతి వర్ణ భేదాలు లేకుండా పంచాయతీ తరుపున వధూవరులకు వివాహ కానుక ఇవ్వాలన్న సంకల్పంతో మేము మా పాలకవర్గం నిర్ణయించుకున్నామని. ఆ క్రమంలోనే ఈరోజు వివాహ కార్యక్రమానికి హాజరై పంచాయతీ తరపున వివాకానుక అందజేయుచున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. అంతేకాకుండా గ్రామంలో మరే ఇతర కార్యక్రమాలు జరిగిన పంచాయతీ తరపున సహకారం అందించేందుకు సహకరిస్తామని వారు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నల్లగొర్ల రాధ, ఉప సర్పంచ్ కేతినేని చలపతి,సీనియర్ డాక్టర్ కిన్నెర వెంకటేశ్వరరావు, నల్లగొర్ల కృష్ణయ్య,పంబ వెంకటేశ్వర్లు,కొమ్మినేని నరసింహారావు,గ్రామ పెద్దలు తదితరులు హాజరైనారు.

## చందారం గ్రామంలో సీతారాముల కల్యాణ వేడుకలు



సాజిక తెలంగాణ లక్సెట్టిపేట:-
మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేట మండలంలోని చందారం గ్రామంలో శ్రీ ప్రసన్నాంజనేయ సహిత శ్రీ సీతారామ లక్ష్మణ సమేత ఆలయం యొక్క 15 వ వార్షికోత్సవాలలో భాగంగా ఈ రోజు ఆఖరి ఘట్టమైన శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకను వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ అంగరంగ వైభవంగా చేపట్టడం జరిగింది. స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకను వీక్షించేందుకు చందారం మరియు చుట్టూ పక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి,స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి, అనంతరం జరిగిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం లో మిర్యాల కిషన్ రావు, ఆగమ రావు దంపతులు, వంగపల్లి పూర్ణ చందర్ రావు,అనుమాల వేణు, గౌరెల్లి రవీందర్ రావు,అన్నం చిన్నన్న,సర్పంచ్ కళావతి-ఉత్తం, ఉపసర్పంచ్ చిందం సుధాకర్,సారం వెంకటేష్,పోట్లపెల్లి నవిన్ రావు, పారువెల్ల సత్యనారాయణ,మిల్కూరి మల్లేష్,సారం వినోద్,అన్నం శివప్రసాద్, చిటుమల్ల రామకృష్ణ,దాసరి చంద్రమౌళి.. చందారం గ్రామ ప్రజలు, హిందూ బంధువులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## ఘనంగా మంత్రి వాకిటి శ్రీహరి - లలిత దంపతుల 26వ వివాహ వార్షికోత్సవ వేడుకలు






మక్తల్ ఏప్రిల్ 23 (సామాజిక తెలంగాణ)
పడమటి ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు అన్న ప్రసాద వితరణ తెలంగాణ రాష్ట్ర పాడి పశుసంవర్ధక డెయిరీ క్రీడా మత్స్య శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి వాకిటి లలిత దంపతుల 26వ వివాహ వార్షికోత్సవ వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు మక్తల్ పట్టణంలోని పడమటి ఆంజనేయ స్వామి ఆలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానికులు పెద్ద ఎత్తున తరలివచ్చి మంత్రి వాకిటి శ్రీహరి దంపతుల పేరు మీదట అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు వాకిటి శ్రీహరి దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో కలకాలం వర్ధిల్లాలని అర్చకులు దీవించారు అనంతరం ఆలయ ఆవరణలో వందలాదిమందికి అన్న ప్రసాద వితరణ చేపట్టారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా మక్తల్ పట్టణవాసి అయిన డాక్టర్ వాకిటి శ్రీహరి గారు తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి పదవిని చేపట్టి ఇప్పటికే వేలాది కోట్ల రూపాయల నిధులను నియోజకవర్గ అభివృద్ధికి తీసుకువచ్చారని కొనియాడారు రాబోయే రోజుల్లో మరిన్ని కోట్లాది నిధులు తీసుకువచ్చి మక్తల్ ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తారని తెలిపారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పలు వివాహాలకు హాజరైన మాజీ మంత్రివర్యులు





సామాజిక తెలంగాణ వనపర్తి నియోజకవర్గం న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ (23) సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
వనపర్తి పట్టణం ఆర్ జి గార్డెన్ లో జరిగిన జంగమాయపల్లి వాస్తవ్యులు కోటుకూరి శ్రీనివాస్ రెడ్డి ఆహ్వానం మేరకు వారి అన్న కుమారుడు వంశీ కుమార్ రెడ్డి - శైలజల వివాహానికి హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి నిండు నూరేళ్ళు సుఖ సంతోషాలతో నూతన దాంపత్య జీవితాన్ని గడపాలని ఆశీస్సులు అందజేసిన మాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వనపర్తి పట్టణం, ఎం బి గార్డెన్స్ లో జరిగిన శివ యాదవ్- శృతిల(బాల మల్లేశ్వరి) వివాహనికి హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి నిండు నూరేళ్ళు సుఖ సంతోషాలతో నూతన దాంపత్య జీవితాన్ని గడపాలని ఆశీస్సులు అంద జేసిన మాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి రమాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పెబ్బేరు మండలం, నాగరాల గ్రామానికి చెందిన శేఖర్- అనూష ల వివాహానికి హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి నిండు నూరేళ్ళు సుఖ సంతోషాలతో నూతన దాంపత్య జీవితాన్ని గడపాలని ఆశీస్సులు అందజేసిన మాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వనపర్తి పట్టణం సులోచన ఫంక్షన్ హాళ్ల లో జరిగిన శ్రీ అక్షయ- ఆనంద్ రెడ్డి ల వివాహానికి హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి నిండు నూరేళ్ళు సుఖ సంతోషాలతో నూతన దాంపత్య జీవితాన్ని గడపాలని ఆశీస్సులు అందజేసిన మాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వెంట గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, జగదీశ్వర్ రెడ్డి,నందిమల్ల అశోక్, ఉంగ్లశీ తిరుమల్,రఘుపతిరెడ్డి, విట్ట శశివర్ధన్ రెడ్డి నీలస్వామి, వనం రాములు,వడ్డె రమేష్ మాలపల్లి సర్పంచ్ అరుణమధు మొగులన్న వీరస్వామి ఆనంద్ వేణు అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు

**-కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ గొడ్ల ప్రభాకర్,ఉప సర్పంచ్ కె.వి.**
**-ఘనంగా జరిగిన జస్వంత్ పంచెకట్టు,నికిత ఓణీల వేడుకలు.**





తల్లాడ ఏప్రిల్ 23, సామాజిక తెలంగాణ న్యూస్ ...
తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన మంచికంటి రామారావు స్పందన దంపతుల కుమారుడు చిరంజీవి జస్వంత్ కు పంచెకట్టు వేడుక మరియు నికిత కు పుష్పాలంకరణ వేడుక గురువారం అన్నారుగూడెం గ్రామంలో స్థానిక శ్రీ మహాలక్ష్మి కళ్యాణమండపం నందు వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు,స్థానిక సర్పంచ్ గొడ్ల ప్రభాకర్, ఉపసర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వరరావు, మరియు మరికొంతమంది స్థానిక నాయకులతో కలిసి కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారులను అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని,ఉన్నత విద్యనభ్యసించి ఉన్నతమైన స్థితిలో నిలవాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు,అన్నారు గూడెం సర్పంచ్ గొడ్ల ప్రభాకర్,ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వరరావు, నాయకులు దొడ్డ చిన్న శ్రీనివాసరావు,కందుల నారాయణ,దారా కృష్ణ, సిలార్ భాష,నాగు,నరేష్ తదితరులు చిన్నారులను ఆశీర్వదించిన వారిలో ఉన్నారు.


## ప్రజా ప్రభుత్వంలో నెరవేరిన పేదోడి సొంతింటి కల





(సామాజిక తెలంగాణ న్యూస్ షాబాద్)
రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం,షాబాద్ మండలం కొమరబండ గ్రామంలో మంగలి దీప్తి కుమార్ గారికి ప్రభుత్వం తరపున ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో వారు నూతనంగా నిర్మించిన "ఇందిరమ్మ ఇల్లు" గృహప్రవేశ కార్యక్రమంలో చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్యగారి,తో కలిసి పాల్గొన్న రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, ఈ కార్యక్రమంలో సర్దారనగర్ మార్కెట్ చైర్మన్ సురేందర్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, సర్పంచులు గోపాల్, ప్రభాకర్ రెడ్డి, మనికీయం,శాంతమ్మ యాదయ్య, స్వరూప మహేందర్ గౌడ్ ,నాయకులు జనార్దన్ రెడ్డి, మాధవ రెడ్డి,సుభాష్ చంద్రబోస్ ,వెంకటయ్య, నరహరిచారీ చెన్నారెడ్డి, సుభాష్ రెడ్డి, జంగయ్య, ,శేఖర్, గంధం నర్సింలు సతయ్య సతనారాయణ పాల్గొన్నారు..

## నకిలీ చాక్లెట్లను విక్రయిస్తున్న స్వీట్ హోమ్ దుకాణాల యజమానులు.




ఆర్మూర్,ఏప్రిల్ 23 (సామాజిక తెలంగాణ):
ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి చౌరస్తా వద్దగల దిల్లీవాల స్వీట్ హోమ్ లో పిప్రీ గ్రామానికి చెందిన వ్యక్తులు తమ పిల్లల కోసం రూ.99 విలువగల బౌంటి చాక్లెట్ ను కొనుగోలు చేశారు. ఖరీదైన బౌంటి చాక్లెట్ కవర్ పై ఎలాంటి ధర లేదు. తయారవుతున్న ప్రాంతానికి చెందిన అడ్రస్సు,ఎక్స్ పైర్ తేదీ లేనట్లు వినియోగదారులు గుర్తించారు. ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ కోడ్ సైతం ఈ చాక్లెట్ కవర్ పై లేదు. దీంతో పిప్రి గ్రామానికి చెందిన వినియోగదారులు దీల్లీవాలా స్వీట్ హోమ్ యజమానికి నకిలీ బౌంటి చాక్లెట్లు విక్రయిస్తున్నారంటూ చెప్పారు. పోలీసులకు సైతం ఫిర్యాదు చేయడంతో స్వీట్ హోమ్ వద్దకు వచ్చారు. వాస్తవానికి ఒరిజినల్ చాక్లెట్ ధర రూ.99 అయితే నకిలీ చాక్లెట్ ధర కేవలం రూ. 14 రూపాయలు ఉంటుందని దాన్ని వినియోదారులకు రూ. 99 రూపాయలకు విక్రయిస్తూ లాభాలు అర్థిస్తున్నారని వినియోదారులు ఆరోపించారు. దుకాణ యజమాని మాత్రం తమ తప్పేమీ లేదని తాము డూప్లికేట్ చాక్లెట్లను చూసుకోలేదని వాదనకు దిగాడు. దీంతో వినియోగదారులు నిజామాబాద్ లోని ఫుడ్ ఇన్స్ పెట్టర్ కు ఫిర్యాదు చేశారు. చిన్నపిల్లలు తినే చాక్లెట్లు నకిలీవి విక్రయిస్తున్నారని చెప్పడంతో దుకాణ యజమానితో పాటు మరో వ్యక్తి వినియోగదారుల పట్ల దురుసుగా ప్రవర్తించారు. ఇరు వర్గాలకు వాగ్వాదం జరగడంతో దుకాణం వద్ద ప్రజలు గుమ్మిగూడారు. నకిలీ చాక్లెట్లను తక్కువ ధరకు తీసుకొచ్చి చిన్నారులకు విక్రయిస్తూ వారి ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న దిల్లీవాల స్వీట్ హోమ్ పై ఆర్మూర్ మున్సిపల్ అధికారులు,ఫుడ్ ఇన్స్ పెక్టర్ తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ





మందమర్రి ఏప్రిల్ 22 (సామాజిక తెలంగాణ):
దివంగత మాజీ కేంద్ర మంత్రి కాకా వెంకట్ స్వామి దంపతుల జ్ఞాపకార్థం అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బండి సదానందం యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రంలో బుధవారం మజ్జిగ పంపిణీ చేశారు. కాంగ్రెస్ నాయకులు రాగిడి రాంరెడ్డి మాట్లాడుతూ. జూన్ నెలాఖరు వరకు ప్రతి ఆదివారం పెరుగన్నశీ, బుధవారం మజ్జిగ పంపిణీ, ప్రతిరోజు చల్లని మినరల్ వాటర్ ప్రజలకు అందించడం జరుగుతుందిని ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్న సదానందం యాదవ్ ను ప్రజలు మనస్ఫూర్తిగా దీవించి ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని వారు ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగుల దుర్గయ్య, తిరుపతి, సత్తన్న,కత్తి రమేష్,పట్టణ ప్రజలు, తదితరులు,పాల్గొన్నారు.

# ఎస్కి లో అట్టహాసంగా ధరిత్రి దినోత్సవం

**-ఎలక్ట్రిక్ వాహనాలు సోలార్ పవర్ ఆవిష్కరణలు అవసరం మంత్రి వివేక్**




ఏప్రిల్ 23 హైదరాబాద్ (సామాజిక తెలంగాణ)
ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా ( ESCI) హైదరాబాద్ గచ్చిబౌలిలో భూదినోత్సవం సందర్భంగా ఒక అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది ఈ కార్యక్రమంలో భాగంగా అరుదైన ఖనిజాలు మరియు ఎలక్ట్రిక్ వాహనాలు అనే అంశంపై జాతీయ సదస్సును నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రభుత్వ కార్మిక ఉపాధి శిక్షణా మరియు కార్మాగారాల శాఖ మంత్రి డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు, ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ అమెరికా ఇరాన్ యుద్ధంలో ఏర్పడిన ఆయిల్ అండ్ గ్యాస్ కొరతను ఎదుర్కొంటున్న ఈ సమయంలో రేర్ ఎర్త్ మినరల్స్ లిథియం కోబాల్ట్ గ్రైనేట్ నిఖిల్ కాపర్ వంటి వనరులను వెలికితీయడంలో చైనా ఆధిపత్యంలో ఉందని ఇండియాలో కూడా ఈ వనరులు బాగా ఉన్నాయని వీటిని వెలికి తీసి ఉపయోగించినప్పుడు ఆత్మ నిర్భర్ వికసిత్ భారత్ సాధ్యమవుతుందన్నారు, ఇందులో భాగంగా గౌరవ అధ్యక్షులు (ESCI) పాలకమండలి నూతనంగా ఎన్నికైన చైర్మన్ డాక్టర్ రఘుపాత్రుని భీమారావు (FCI) సభ్యులు అఖిలభారత శిష్టకరణం సంఘం (AISKA) అధ్యక్షులు డబ్బీరు వెంకట కృష్ణారావు సిస్టకరణం ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా పాలకమండలి సభ్యులుగా నియమితులయ్యారు, వీరిని (ESCI) డైరెక్టర్ జి.రామేశ్వరరావు మరియు కాలేజీ బృందం ఘనంగా సన్మానించి ప్రత్యేక అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో స్పేస్ అప్లికేషన్ సెంటర్ మాజీ డైరెక్టర్ మరియు శాస్త్రవేత్త డి.వి. రమణమూర్తి (AISKA) సభ్యులు మంత్రి నరసింహ దశమంత్రి నరేష్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు

## ఎరువులు ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలి

**-చెన్నూర్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు బానోత్ ప్రసాద్**



మందమర్రి, ఏప్రిల్ 23:(సామాజిక తెలంగాణ): మందమర్రి మండలంలోని విత్తన,ఎరువుల డీలర్లు నాణ్యమైన విత్తనాలు ఎరువులను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని చెన్నూర్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు బానోత్ ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని విత్తన దుకాణాలను, గోదాములను వ్యవసాయ, పోలీస్ అధికారులతో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్టాకు రిజిస్టర్లు,బిల్ పుస్తకాలను పరిశీలించి మాట్లాడారు. విత్తన డీలర్లు నకిలీ పత్తి విత్తనాలు,నాసిరకం విత్తనాలను అమ్మకుండా, నాణ్యమైన విత్తనాలను విక్రయించాలని,రైతులకు తప్పనిసరిగా రశీదు ఇవ్వాలని అన్నారు. లేకుంటే చట్టపరమైన చర్యలు చేపడతామని హెచ్చరించారు.రైతులు నాణ్యమైన విత్తనాలను అధీకృత డీలర్ల వద్దే కొనుగోలు చేయాలని, కొనుగోలు తరువాత రశీదు తప్పనిసరిగా తీసుకోవాలని,నాసిరకం విత్తనాలు కొనుగోలు చేసి నష్ట పోకూడదని సూచించారు. విడి,నకిలీ పత్తి విత్తనాలు సాగు చేయడం వలన ప్రమాదాలు,నష్టాలు న్నాయని,అనధికార విత్తనాల నాణ్యత హామీ లభించక పంట దిగుబడి తగ్గే అవకాశం ఉందన్నారు. కలుపు మందుల అధిక వినియోగం వల్ల నేల ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉందనీ,అంతే కాకుండా చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి కిరణ్మయి,విస్తరణ అధికారులు ముత్యం తిరుపతి,సైండ్ల కనకరాజు, ఎ ఎస్సై అబ్దుల్ మజీద్ ఖాన్,తదితరులు, పాల్గొన్నారు.

## వివిధ కార్యక్రమంలో పాల్గొన్న కోల్పూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ముద్దు రాములు



మక్తల్ ఏప్రిల్ 23 (సామాజిక తెలంగాణ )
మక్తల్ నియోజకవర్గం కోల్పూర్ గ్రామం మాగనూరు మండలం నారాయణపేట జిల్లా పరిధిలోని కొల్పూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ముద్దు రాములు గురువారం ఉదయం నుండి అనేక కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ముందుగా ఉదయం 10 గంటల ప్రాంతంలో కొల్పూర్ గ్రామంలో మండల ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశంలో ముఖ్య అతితులుగా పాల్గొనడం జరిగింది అనంతరం అదే గ్రామంలో ఉమేష్ డెవలప్మెంట్ సెంటర్లో చలివేంద్ర కార్యక్రమం పాల్గొనడం జరిగింది కార్యక్రమాలలో పాల్గొని రానున్న రోజులలో మీ అందరి సహకారంతో కోల్పూర్ను మరింత అభివృద్ధి పథంలో నడిపయడానికి అందరూ సహకరించాలని అన్నారు అలాగే పాఠశాలకు కావలసిన మౌలిక వసతులను కల్పిస్తానని చెప్పారు అనంతరం మూమెంట్ డెవలప్మెంట్ సెంటర్లలో మహిళలు అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమాలలో గ్రామపంచాయతీ కార్యదర్శి భాస్కర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిమ్మన్న శేఖర్ మోసిన్ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ నహీర (ఎం జె పి వి సి) వ్యవస్థాపకులు కెవి నరసింహ వెంకటేష్ తిరుమలేష్ శంకర్ రంగప్ప తదితరులు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**-కొనుగోలు కేంద్రాల ఆలస్యం రైతులకు భారంగా మారింది**



జగిత్యాల, సామాజిక తెలంగాణ జిల్లా ప్రతినిధి
జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో వరి కొనుగోలు కేంద్రాన్ని కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ ప్రారంభించారు. అనంతరం ఇటీవల ప్రారంభించిన మక్కల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. కొనుగోలు ప్రక్రియ ప్రారంభం కాకపోవడంతో మార్కెట్ యార్డు మొత్తం మక్కలతో నిండిపోయిందని, రైతులు తమ పంటను విక్రయించలేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. నిల్వలో ఉన్న మక్కలను కొనుగోలు చేయడంలో ఆలస్యం జరుగుతోందని మార్క్‌ఫెడ్ డీఎంతో మాట్లాడి రైతుల సమస్యలను వివరించారు. ఇప్పటికే కొనుగోలు కేంద్రాలు ఆలస్యంగా ప్రారంభించడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మార్కెట్‌లో స్థలం లేకపోవడం వల్ల పంట నిల్వ సమస్యలు తలెత్తాయని, కొంతమంది రైతులు ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరలకు అమ్ముకునే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. వర్షాలు పడితే మరింత నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు. వరి కొనుగోలుకు కూడా తగిన సదుపాయాలు లేవని, రైతులకు ఇచ్చిన హామీలు అమలు కావడం లేదని పేర్కొన్నారు. రైతుబంధు సకాలంలో అందడం లేదని, ఎరువుల కొరత సమస్యలు ఉన్నాయని తెలిపారు. వెంటనే కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వరప్రసాద్, అధికారులు, సర్పంచ్ బద్దం గోపి,బి ఆర్ఎస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత లబ్ధిదారుడికి ఆర్థిక అండ



జగిత్యాల, సామాజిక తెలంగాణ జిల్లా ప్రతినిధి
జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామానికి చెందిన కమటం రాజ్ కుమార్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కును స్థానిక నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూస రాజేశ్వర్, మాజీ సర్పంచ్ లింగంపల్లి గంగాధర్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు పుప్పాల గజేందర్, వీడిసి చైర్మన్ పుప్పాల చిన్న గజేందర్,భూస ప్రశాంత్ అమిలాల్ శ్రీనివాస్ దేశెట్టి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుంది: బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు టివిఎన్ రెడ్డి



దేవరకొండ /సామాజిక తెలంగాణ /ఏప్రిల్ 23,
దేవరకొండ పట్టడం లో గల తన నివాసం వద్ద గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు టివిఎన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే నేనావత్ రవీంద్ర కుమార్ ఆదేశాల మేరకు ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పని కట్టుకొని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కాలేశ్వరం పై అసత్య ప్రచారాలు చేస్తుందని టీవీ ఎన్ రెడ్డి అన్నారు. హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని, ఇది కాంగ్రెస్కు ప్రభుత్వానికి ఎదురు దెబ్బని టీవీ ఎన్ రెడ్డి అన్నారు. ఇది పీసి గోష్ కమిషన్ నివేదిక కాదు, కాంగ్రెస్ పార్టీ రాసిచ్చిన పిసిసి స్క్రిప్టు అని ఆయన అన్నారు. కాలేశ్వరం పై అవాస్తవాలు రెండున్నర సంవత్సరాల నుండి మాట్లాడుతున్నారని, గత బి ఆర్ఎస్ ప్రభుత్వంలో కెసిఆర్ 93 వేల కోట్లతో రైతుల కోసం కట్టిన ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం సూరమని, టీవీ ఎన్ అన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు వ్యవసాయ రంగానికి కొరకు నిర్మించబడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలని, ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలన్నారు. రైతులకు నీళ్లు ఇవ్వాల్సిన ప్రభుత్వం కాళేశ్వరాన్ని కాపాడాల్సింది పోయి ప్రతీకార రాజకీయాలతో కాలం గడుతుందన్నారు. రెండు పిల్లర్లకు మరమ్మతులు చేస్తే సరిపోయే ప్రాజెక్టును కావాలనే మూలన పడేసి మూడేళ్లుగా తెలంగాణ రైతాంగాన్ని మంచిందన్నారు. ఈ కార్యక్రమంలో వేముల రాజు పొట్ట మురళి ముత్యాల రవి జాన్ బాబా సైదులు ఉదయ్ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మండల న్యాయ సేవాధికార సంస్థ దేవరకొండ








సామాజిక తెలంగాణ ఏప్రిల్ 23 ఎస్ టెన్ డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ
మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో చందంపేట మండలంలోని పోలేపల్లి గ్రామంలో యుపిఎస్ పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో చిన్నారులందరికీ నోటుబుక్స్ కిట్ తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ సహకారంతో ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జ్, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ శ్రీమతి కె అనిత పాల్గొని చిన్నారులందరికీ నోట్ బుక్స్ కిట్స్ అందజేసి, నేటి బాలలే రేపటి పౌరులు చిన్నారులందరు బాగా చదువుకొని రాబోవు రోజుల్లో చదువుకున్న స్కూలుకు, గ్రామానికి, ఈ దేశానికి పేరు తీసుకురావాలని కోరారు . కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు గాజుల ఆంజనేయులు, ఏ జి పి నెమ్మికంటి రమాశంకర్, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శిలు సన్నాయిల ఉమామహేశ్వర్, వనం జగదీశ్వర్, సభావాత్ శ్రీకాంత్, జున్ను ఇద్దయ్య, ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎన్సీపీ-ఎన్డీఏ మహాకూటమి ఎన్వైసీ కార్యకర్తల సమావేశం ఘన విజయం



సామాజిక తెలంగాణ ఏప్రిల్ 23ఖమ్మం
ఖమ్మం, తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్రంగా ఎన్సీపీ పార్టీ ఎన్డీఏ మహాకూటమి ఎన్వైసీ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం బుధవారం ఘనంగా నిర్వహించబడింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలంలో మండల అధ్యక్షులు సయ్యద్ కామ్రుద్దీన్ ఖాద్రి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నేషనల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్వైసీ మరియు ఆంధ్రప్రదేశ్ ఒడిశా రాష్ట్రాల ఇన్‌చార్జ్ అయిన మద్దిశెట్టి సామేలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న జడ్పీటీసి, ఎంపిటిసి ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రతి మండల అధ్యక్షులు, అసెంబ్లీ ఇన్‌చార్జీలు, జిల్లా అధ్యక్షులు ప్రజల్లోకి వెళ్లి ప్రజా సమస్యలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, అవసరమైతే కేంద్ర ప్రభుత్వానికి తెలియజేసి పార్టీ తరపున ప్రజలకు సహాయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు పుట్టబంతి హరిబాబు, జిల్లా వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ ఈదుల రవి, పాలేరు అసెంబ్లీ ఇన్‌చార్జి బానోతు శీను నాయక్, మచ్చ గిరి, కొట్టే కృష్ణ, వైరా అసెంబ్లీ నాయకులు కుదురుపాక నిర్మల, కొడెం సీతాకుమారి, సత్తుపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి పలగాని శ్రీనివాస్ గౌడ్, ఇల్లందు నియోజకవర్గ ఇన్‌చార్జి ఈసం నాగలక్ష్మి, సూరే సీతారాములు, కిన్నెర రామకృష్ణ, ధరావత్ బాలాజీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఊకే వెంకన్న, పినపాక అసెంబ్లీ ఇన్‌చార్జి కారం చంద్రయ్య, అశ్వరావుపేట నియోజకవర్గ ఇన్‌చార్జి కుంజ నాగేంద్రబాబు, స్వయం వెంకటేశ్వర్లు, వీర్రాజు, రాష్ట్ర కమిటీ నుండి రాజులపాటి ఐలయ్య, పొనక రామదాసు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కులగణనలో ఓబీసీ కాలంను చేర్చాలని



### -భారత్ ముక్తి మోర్చా ఓబీసీ మోర్చా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా

**సామాజిక తెలంగాణ దోమ మండలం ఏప్రిల్ 23**
కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కులగణనలో ఓబీసీ కాలంను పొందపార్చాలనీ పరిగి పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద భారత్ బంద్లో భాగంగా బస్టాండ్ ఎదురుగా నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ నాయక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జరపనున్న జనగణనలో ఓబీసీ కులాల వారి జనగణన చేపట్టాలని ఓబీసీ పట్టికను పొందపార్చాలనీ 1931 లో బ్రిటిష్ ప్రభుత్వంలో మాత్రమే జరిగిన కులగణనలో ఓబీసీలను లెక్కించారు అప్పటినుండి ఓబీసీ కులగణన చేయక తొంబై సంవత్సరాలు అయ్యిందని అన్నారు. జంతువుల లెక్కలు నిర్వహిస్తున్నారుకానీ ఓబీసీలను కులగణన చేస్తామనీ పార్లమెంట్ లో తీర్మానం చేసి కూడా లెక్కచేయ్యకపోవడం బీసీలను మరో సారి మోసం చేస్తున్నది బీజేపీ నరేంద్రమోడీ ప్రభుత్వమని బీసీ పట్టికని పెట్టాలని డిమాండ్ చేస్తూ భారత్ బంద్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ విద్యార్థుల రక్షణ కొరకు తెచ్చిన యుజిసి ఈక్విటీ చట్టం 2026ను కఠినంగా అమలు చేయాలని యూనివర్సిటీలలో ఎస్సి, ఎస్టితో పాటు ఓబీసీలపై కూడా కులం పేరుతో ర్యాగింగ్ జరుగుతున్నాయి యూజీసీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. 2011 కంటే ముందు నియమితులైన ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుండి మినహాయింపు ఇవ్వాలని ఆర్టీసీ కార్మికుల న్యాయమైన హక్కులను రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వంలో విలీనం చెయ్యాలని న్యాయమైన హక్కులను ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటయ్యే, ఎండి హబీబ్, సత్తయ్య, పీర్ మమ్మద్, భారత్ ముక్తి మోర్చా జిల్లా నాయకులు శంకర్, వీరేందర్ నాయక్, ఓబీసీ మోర్చా జిల్లా నాయకులు కృష్ణ, ఆర్టీసీ యూనియన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి మాత జయంతికి రాష్ట్ర వేడుక హోదా - ఆర్యవైశ్యుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఊరే లక్ష్మణ్ హర్షం



**చింతపల్లి,ఏప్రిల్23(సామాజిక తెలంగాణ)**
వాసవి మాత జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వేడుకగా ప్రకటిస్తూ జీవో నం.67 జారీ చేయడం పట్ల ఆర్యవైశ్య సమాజం హర్షం వ్యక్తం చేసింది. ప్రతి సంవత్సరం వైశాఖ శుక్లపక్ష దశమిన నిర్వహించే ఈ జయంతికి అధికారిక గుర్తింపు ఇవ్వడం పట్ల ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఊరే లక్ష్మణ్ ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే రాష్ట్ర అధ్యక్షునితో కలిసి ముఖ్యమంత్రిని కలసి మహాసభ తరపున ధన్యవాదాలు తెలియజేస్తామని తెలిపారు. అలాగే ఎల్బీ స్టేడియంలో మహాసభ ఆధ్వర్యంలో ఘన అభినందన సభ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఇక చింతపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వందనపు ఆంజనేయులు, కమిటీ సభ్యులు కూడా ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఏప్రిల్ 25న జరగనున్న వాసవి మాత జయంతిని రాష్ట్ర వేడుకగా నిర్వహించేందుకు మండలంలో ఏర్పాట్లు జరుగుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో చింతపల్లి సాయిబాబు గుడి చైర్మన్ మంచికంటి పావని ధనంజయ గుప్తా, మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, ఉమ్మంతాలపల్లి సర్పంచ్ స్రవంతి రమేష్, పోల అశోక్, దాచేపల్లి మధు, వి.కే. శ్రీను, వాసా శ్రీనివాస్, ఊరే సురేష్, ఉప్పల రమేష్, బండారు సీతారాములు తదితరులతో పాటు మండలంలోని 36 గ్రామాల ఆర్యవైశ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పెండింగ్ బకాయిల చెల్లింపు కోసం చలో విద్యుత్ సౌధ



**మందమర్రి ఏప్రిల్ 23, (సామాజిక తెలంగాణ):**
సింగరేణి సంస్థకు రావలసిన పెండింగ్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ విద్యుత్ సౌదా వద్ద సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఈనెల 28న జరిగే నిరసన కార్యక్రమంను విజయవంతం చేయాలని కోరుతూ గౌరవ అధ్యక్షులు సత్తయ్య చేతుల మీదుగా వాల్పోస్టర్ను విడుదల చేశారు. గురువారం మందమర్రి సివిల్ డిపార్ట్మెంట్లో బ్రాంచ్ ఉపాధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వాలు ఏవైనా సంస్థను బంగారు బాతు తీరుగా వాడుకుంటూ బకాయిల చెల్లింపు విషయానికి వచ్చేసరికి ఎలాంటి చెల్లింపులు చేయకుండా సంస్థ ఆర్థికంగా నష్టపోయేలా చేస్తున్నారన్నారు.నిధుల కొరతతో కార్మికులకు సరైన నాణ్యత గల పనిముట్లు ఇవ్వడం లేదని, క్వార్టర్ల రిపేరు, నాణ్యత గల మందులు ఇవ్వడం లేదని దీనికంతటికి మూల కారణం సింగరేణి నుండి విద్యుత్ సంస్థలకు అమ్ముతున్న బొగ్గు బకాయిలు, ప్రభుత్వ రంగ సంస్థలు విద్యుత్ కొనుగోలు చేసిన డబ్బులు ఇవ్వకపోవడం మూలంగానే అని అన్నారు.ఇప్పటివరకు ఏ యూనియన్ చేయలేనటువంటి పెండింగ్ బకాయిలు ఉన్న విద్యుత్ సంస్థల ముఖ్య కార్యాలయం వద్ద నిరసన తెలియజేయబోతున్నామని కావున కార్మికులందరూ పెద్ద ఎత్తున మద్దతు తెలిపారని కోరారు. ఈ కార్యక్రమంలో సివిల్ అధ్యక్షులు బోనాల.మహేందర్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ కుమారస్వామి,శంకర్, సోషల్ మీడియా ఇన్చార్జి భేతి.భరత్, యంగ్ వర్కర్స్ కమిటీ సభ్యులు హరీష్ మరియు సివిల్ డిపార్ట్మెంట్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి బిజెపి నాయకులు



**దేవరకొండ/ సామాజిక తెలంగాణ /ఏప్రిల్ 23,**
దేవరకొండ మండలంలో మొన్న కురిసిన భారీ వర్షంతో పర్వతరావు చెరువు సమీపంలో రైతులు సాగు చేస్తున్న వారి పంటను గురువారం బిజెపి నాయకులు పరామర్శించారు.బిజెపి సీనియర్ నాయకులు బెజవాడ శేఖర్ తమ కార్యకర్తలతో కలిసి దెబ్బతిన్న పంట పొలాలను పర్యవేక్షించారు. అనంతరం బెజవాడ శేఖర్ మాట్లాడుతూ అకాల వర్షం వల్ల రైతులకు తీరా నష్టం జరిగిందని వడ్లు కూడానేలపై రాలిపోయాయని బిజెపి నాయకులు బెజవాడ శేఖర్ అన్నారు. దాదాపు పర్వతరావు చెరువు సమీపమున 1500 ఎకరాలు వరి ధాన్యం రైతులు సాగు చేస్తున్నారని, రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని బిజెపి నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. రైతులు ధైర్యంగా ఉండాలని మా పార్టీ తరఫున పూర్తి సహకారం ఉంటుందని బెజవాడ శేఖర్ అన్నారు. బిజెపి జిల్లా కౌన్సిల్ నెంబర్ గుండాల అంజయ్య నేనావత్ రాము సముద్రాల సహదేవు చిలక రాజు బిక్కు ఏ శంకరయ్య చండీశ్వర్ రెడ్డి శంకర్ గంజి హరి చిత్రం ఉదయ్ అప్పమ్ అజయ్ జూలూరు శీను శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే తలసాని



**ఏప్రిల్ 23 ఎస్ఆర్ నగర్ (సామాజిక తెలంగాణ)**
ఎస్సార్ నగర్ లోని శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. గురువారం ఆయన ఆలయాన్ని సందర్శించి స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను సన్మానించారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, ఆలయ చైర్మన్ బొడ్డు కుమార్, జూా నరేందర్ రెడ్డి, డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు అశోక్ యాదవ్, కరుణాకర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, కూతురు నర్సింహ, కట్టా బలరాం, పీయూష్ గుప్తా, సీనియర్ సిటిజన్ పార్థసారధి తదితరులు పాల్గొన్నారు

## కరీంనగర్ లో ది లవిష్ రెస్టారెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**(కరీంనగర్ జిల్లా బ్యూరో/సామాజిక తెలంగాణ పత్రిక)ఏప్రిల్-23**
కరీంనగర్ జిల్లా కేంద్రంలోని సర్కస్ గ్రౌండ్ సమీపంలోని జ్యోతినగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ది లవిష్ రెస్టారెంట్ 2వ బ్రాంచ్ ను గురువారం ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో నాయకులు,రెస్టారెంట్ యాజమాన్యం మిస్ బా,మహమ్మద్ షరీఫ్,వినయ్, నిఖీల్,కృష్ణారెడ్డి,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఈరోజు జీడికే టూ ఇంక్ లైన్ గనిలో కనకం వెంకటేష్ అనే బదిలీ వర్కర్ ప్రమాదానికి గురయ్యాడు.



**ఏప్రిల్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్.**
జీడికే టూ ఇంక్లైన్ అధికారుల నిర్లక్ష్యానికి కార్మికులు రోజుకో ప్రమాదానికి గురవుతున్నారు సెక్షన్ ఇంచార్జ్ ఎస్ కే సల్మాన్ ఖాన్ 9 కాకముందే మ్యాన్ రైడింగ్ బంద్ చేయాలని, సర్ఫేస్ మ్యాన్ రైడింగ్ ఆపరేటర్ చెప్పడం వల్ల మ్యాన్ రైడింగ్ ఆఫ్ చేశారు. దాని వల్ల కనకం వెంకటేష్ అనే బదిలీ వర్కర్ కార్మికుడు నడుచుకుంటూ పని స్థలానికి వెళ్లే దారిలో కాలు జారి కింద పడడం వల్ల కాల్ మడమాఫ్యాచర్ అవ్వడం జరిగింది.కరీంనగర్ రేణి హాస్పిటల్‌కి తరలించారు దీనిపైన సపోర్ట్ మ్యాన్ మొకదం మరియు సెక్షన్ ఇంచార్జ్ ఎస్ కే సల్మాన్ ఖాన్ పై చర్యలు తీసుకోవాలని గాని కార్మికులు కోరారు.

## అర్జీ వన్ ఏరియా లోని మైన్ అధికారి తమ పనుల కోసం వచ్చే కార్మికుల వద్ద పైరవీ చేస్తానని వారి వద్ద నుండి లక్షలాది రూపాయలు అక్రమంగా వసూలు

**ఏప్రిల్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్**
ఆర్ జీవన్ లోని ఒక అధికారి చేసి వారి పనులు చేయకుండా డబ్బులు వాపస్ ఇవ్వాలని అడిగితే డబ్బులు ఇవ్వకుండా మీకు దిక్కు ఉన్న కాడ చెప్పుకోండి అని బెదిరింపులకు పాల్పడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని బాధిత కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యాజమాన్యం స్పందించి అక్రమంగా కార్మికుల వద్ద నుంచి పైరవీ చేస్తానని తీసుకున్న డబ్బులను వాపస్ ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా అతని అక్రమాలపై విచారణ జరిపి తగిన విధంగా చర్యలు తీసుకోవాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

# ఆర్టీసీ బంద్ నేపథ్యంలో గోదావరిఖని ,మంథని డిపోలను సందర్శించిన డీసీపీ

**-శాంతి భద్రతలపై కట్టుదిట్టమైన చర్యలు: పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి**



ఏప్రిల్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్ తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ బంద్ పిలుపు నేపథ్యంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలోని గోదావరిఖని,మంథని ఆర్టీసీ డిపోలను పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి ఈరోజు పోలీస్ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా డిపోలలో పరిస్థితులను సమీక్షించి,ఆర్టీసీ ఉద్యోగులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. డీసీపీ మాట్లాడుతూ సమ్మెను ప్రజాస్వామ్యపరమైన హక్కుగా గౌరవిస్తున్నప్పటికీ అది పూర్తిగా శాంతియుత వాతావరణంలోనే నిర్వహించుకోవాలని సూచించారు.బంద్ సమయంలో ఎటువంటి ఉద్రిక్తతలు లేదా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అందరూ సహకరించాలని కోరారు.ఎవరైనా ఉద్దేశపూర్వకంగా అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నించినా, ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఆస్తులకు నష్టం కలిగించినా, అధికారులపై దాడులకు పాల్పడినా అలాంటి వారిపై కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉద్యోగుల సమస్యలను శాంతియుతంగా వ్యక్తపరచాలని, చట్టాన్ని గౌరవిస్తూ ప్రవర్తించాలని సూచించారు. సమ్మె కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ప్రైవేట్ డ్రైవర్లు తాత్కాలికంగా విధుల్లో చేరినా, అలాగే ఆర్టీసీ డ్రైవర్లు తిరిగి డ్యూటీలో చేరినా వారికి ఎటువంటి బెదిరింపులు లేకుండా పోలీస్ శాఖ తరఫున పూర్తి భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారు.డిపో పరిసరాల్లో భద్రతా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన డీసీపీ, విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బందికి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.డిపో,బస్ స్టాండ్ పరిసరాల్లో నిరంతర పెట్రోలింగ్ నిర్వహించాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలపై వెంటనే స్పందించాలని సూచించారు.ఆర్టీసీ సిబ్బంది మరియు ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.బంద్ సందర్భంగా ప్రజలు శాంతి భద్రతలకు సహకరించాలని, వదంతులను నమ్మకూడదని, ఎటువంటి సమస్యలు గమనించిన వెంటనే పోలీస్‌కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భనలో గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, మంథని సీఐ బి.రాజు, ఎస్సైరమేష్, ఆర్టీసీ డీఎంలు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నియోజకవర్గం లోని పలు కార్యక్రమాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తాటి





దమ్మపేట (సామాజికతెలంగాణ) ప్రతినిధి ఏప్రిల్ 22 అశ్వారావుపేట నియోజక వర్గం లోని చంద్రుగుండ ములకలపల్లి మండలాలలో నీయోజక వర్గ మాజీ ఎమ్మెల్యే మాజీ ట్రైకార్ ఛైర్మన్ తాటి వెంకటేశ్వర్లు పలు కార్యమాల్లో పాల్గొన్నారు చంద్రుగుండ మండలం లోనీ వంకానెంబర్ గ్రామం లో కుంజా శంకర్ నాగమణి ( లేటు) కుమారుడు నాగేంద్రబాబు వివాహా వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు అనంతరం ములకలపల్లి మండలం లోని వికే రామవరం గ్రామం లో గద్దెలపై వెలసిన శ్రీ సమ్మక్క సారలమ్మ మహాలక్ష్మి తల్లి జాతరలో పాల్గొని అమ్మవారులని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో కూరమ సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నం రామకృష్ణ వికె రామవరం సర్పంచ్ ఊకె ఆదిలక్ష్మి పూసుగూడెం సర్పంచ్ ధర్మా మాజీ సర్పంచ్ లు నారం రాజశేఖర్ బైటి రాజేష్ వాడే నాగరాజు సడియం కిట్టు తదితరులు పాల్గొన్నారు

## సబ్ ఇన్స్పెక్టర్ సాయికిషార్ రెడ్డి నీ సన్మానించిన బహుజన మండల పాస్టర్స్ కమిటీ



దమ్మపేట (సామాజిక తెలంగాణా) ప్రతినిది ఎప్రిల్ 22 దమ్మపేట సబ్ ఇన్స్పెక్టర్ సాయి కిషోర్ రెడ్డి నీ దమ్మపేట బహుజన మండల పాస్టర్స్ కమిటీ ఆద్వర్యం లో మర్యాద పూర్వకంగా కలిసి మండల పరిధిలో శాంతి భద్రతల నివారణకు రోడ్డు భద్రత అవగాహన కల్పిస్తూ డ్రంక్ అండ్ డ్రైవ్ వంటి నివారణ చర్యలు చేపడుతూ యువత మత్తు పదార్థాలు సేవించి రోడ్డు ప్రమాదాలకు గురి అవుతున్న సందర్భంగా అరైవ్-అలైవ్ వంటి అవగాహన కార్యక్రమాలు ఉన్నత అధికారులతో ఏర్పాటు చేసి ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు చేతుల మీదుగా ప్రశాంస పత్రం అందుకున్న శుభ సందర్భంగా బహుజన దమ్మపేట మండల పాస్టర్స్ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం సబ్ ఇన్స్పెక్టర్ సాయి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ పాస్టర్లు కు మీ సంఘాలలో ఉన్న సంఘ సభ్యులకు మీ గ్రామ ప్రజలందరికీ హెల్మెట్ తప్పని సరిగా ధరించి వాహనాలు నడపాలని మీ వంతు గా అవగాహన కల్పించాలని కోరగా తప్పకుండా మా వంతుగా సమాజ శ్రేయస్సు కొరకు కృషి చేస్తామని బహుజన దమ్మపేట మండల పాస్టర్స్ కమిటీ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు సెబాస్టియన్ ఉపాధ్యక్షులు యేసురత్నం సెక్రటరీ క్రాంతి కుమార్ జాయింట్ సెక్రటరీ జకర్యా కమిటీ పెద్దలు నిరీక్షణరావు దైవప్రసాద్ రవిబాబు జాన్ బాబు రమేష్ జాషువా శ్యాంబాబు తిమోతి ప్రసాద్ ఇశ్రాయేలు జోషెప్ లారెన్స్ అర్జున్ తదితర పాస్టర్స్ పాల్గొన్నారు

## ఘనంగా తల్లిదండ్రుల ఆత్మీయ సమ్మేళనం

**- ప్రతిభావంతులకు సన్మానం**
**- పాఠశాల ప్రిన్సిపల్ రవికుమార్**





నాగార్జునసాగర్ ఏప్రిల్ 23 సామాజిక తెలంగాణ నాగార్జునసాగర్ బీసీ గురుకుల పాఠశాలలో జరిగిన ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ప్రిన్సిపల్ రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో మన పాఠశాల నుండి ఎస్.ఓ.ఈ.కి కేవలం ఒకరిద్దరు మాత్రమే ఎంపికయ్యేవారు కానీ ఈ విద్యా సంవత్సరంలో మన విద్యార్థులు రికార్డు స్థాయిలో 14 మంది విద్యార్థులు ఎంపిక కావడం మనందరికీ గర్వకారణం. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించడంలో మన బీసీ గురుకుల విద్యాలయాల సొసైటీ సెక్రటరీ సైదులు,అందిస్తున్న సహకారం మరువలేనిది.వారి ప్రోత్సాహం వల్లే ఈరోజు మనం ఇలాంటి ఉత్తమ ఫలితాలను సాధించగలిగామని అన్నారు. ప్రస్తుతం ఎండలు చాలా తీవ్రంగా ఉన్నాయి,విద్యార్థులంతా ఉదయం10 నుండి సాయంత్రం 5 గంటల వరకు ఎండలోకి రాకుండా వడదెబ్బ తగలకుండా ఇంట్లోనే ఉంటూ మజ్జిగ, నిమ్మరసం,కొబ్బరి నీళ్లు వంటి ద్రవ పదార్థాలు తీసుకోవాలి,సెలవుల్లో చదువుపై పట్టు కోల్పోవద్దు.రోజుకు కనీసం రెండు గంటలు పుస్తకాలతో గడపండి అని ప్రిన్సిపల్ విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటీపీలు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాసేవ సొసైటీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మందమర్రి ఏప్రిల్ 23, (సామాజిక తెలంగాణ): ఘనంగా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఏడవ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం మందమర్రి పట్టణంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం సంస్థ అధ్యక్షుడు షేక్ అజీముద్దీన్,ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభుదేవాలు మాట్లాడుతూ.. సేవ కోసమే ఈ సంస్థను ఏర్పాటు చేశామని వారు పేర్కొన్నారు.కరోనా లాక్డౌన్ సమయంలో ఎంతోమందికి నిత్యవసర సరుకులు, భోజనాన్ని అందించామని ఉచితంగా పండ్లు,బ్రెడ్డు, ఇతర పదార్థాలు అందజేశామని పేర్కొన్నారు.అంతేగాక విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్,పెన్నులు,పెన్సిళ్లు వేసవిలో చలివేంద్రాలు పెరుగన్నం పంపిణీ చేశామని పేర్కొన్నారు. నిరుపేదలకు సేవ అందించడమే లక్ష్యంగా ప్రజా వెల్ఫేర్ సొసైటీ ముందుకు సాగుతుందని అన్నారు.స్వచ్ఛంద సంస్థ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా అందరికీ వారు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు,తదితరులు, పాల్గొన్నారు.

# దిష్టిబొమ్మ దహనం

**-బిజెపి మహిళా అధ్యక్షురాలు సుచిత్ర పాసి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడి దిష్టి బొమ్మ దహనం**





సామాజిక తెలంగాణ ఏప్రిల్ 23 ఇల్లందు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు దేశ ప్రధాన మంత్రిని తీవ్రవాదితో పోల్చడం కాంగ్రెస్ పార్టీ పతనానికి నిదర్శనం అని బీజేపీ భద్రాద్రి జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ రామచందర్ నాయక్ అన్నారు. దేశం ప్రస్తుతం ఐదు రాష్ట్రాల్లో జరుగుతున్న శాసన సభాఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ని అక్కడి ప్రజలు పట్టించుకునే పరిస్థితిలో లేరు ఆ అయోమయంలో బుర్ర పనిచేయక మతిభ్రమించి మాట్లాడిన మాటలు.ప్రస్తుతం కేవలం మూడు రాష్ట్రాలకే పరిమితమైన కాంగ్రెస్ భవి షత్తులో కనుమరుగు అవ్వడం ఖాయం. ప్రస్తుతశీ ఎన్నికలు జరుగుతున్న పశ్చిమ బెంగాల్లో హిందువుల మీద రోహింగ్యాలు మాన ప్రాణాల మీద దాడులు జరిగితే నోరు మెదపని పార్టీ దేశ రక్షణను కాపాడుతూ,దేశ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న ప్రధానిని తీవ్రవాదిగా పోల్చడం కాంగ్రెస్ పార్టీ దివాలకోరుకు నిదర్శనం. అనేక దశాబ్దాల తరబడి భారత మహిళలు ఎదురు చూస్తున్న మహిళ బిల్లును పనికట్టుకొని వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీ ఈ దేశ విధానానికి వ్యతిరేక పార్టీ. రాష్ట్రం పూటకో అబద్ధం మాట్లాడుతున్న రోజులు గడుపుతున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ. తెలంగా రైతులకు రైతు బంధు అని ఊరించి మొదటి విడత,రెండో విడత అని అట్టహాసంగా బహిరంగ సభా పెట్టి కోడి తోలు గుడ్డు పెట్టిన్నట్టు, ఒక్క ఎకారానికి రైతు బంధు చెల్లించి చేతులు దులుపుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం.ఇలా అనేక రకాలు గా దేశ ప్రజలను మోసం చేస్తూ, అనేక రుగ్మతలను ముడి కింద పెట్టుకొని పతనానికి దగ్గరలో ఉన్న పార్టీ! ఇతరుల గురించి జాగ్రత్తగా మాట్లాడితే మంచిది.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు సూచిత్ర పాసి, ఉపాధకష్యులు శివకుమార్ కండెల్వాల్ యువమోర్చ నాయకులు పండు రెడ్డి ఓ బి సి మోర్చానాయకులు శాశణాల రామయ్య గోడపాటి శ్రీనివాసరావు మహిళా మోర్చా నాయకురాలు సునీత, ధన్ను పాసి, రాష్ట్ర నాయకులు మావూనూరి మాధవ్, వంశీధర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఇట్లు
గుగులోత్ రాంచందర్ నాయక్

## కొత్తపల్లి సర్పంచ్ దుర్గం తిరుపతి కాంగ్రెస్ పార్టీలో చేరిక.

**-మంత్రి వివేక్ సమక్షంలో అనుచరులతో కలిసి చేరిక.**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 23,(సామాజిక తెలంగాణ),: భీమారం మండలం కొత్తపల్లి గ్రామ సర్పంచ్, తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర గనుల మరియు కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దుర్గం తిరుపతి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి, మంత్రి వివేక్ ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరానని ఈ సందర్భంగా తెలిపారు. సర్పంచ్ దుర్గం తిరుపతి తో పాటు నాయకులు భోగే రవీందర్, లింగాల మహేందర్, భోగే మహేందర్ మహేందర్ తదితరులు ఉన్నారు. భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తపెల్లి మోహన్ రెడ్డి, మద్దికల్ సర్పంచ్ పోతెం సమ్మయ్య, ఆరేపల్లి సర్పంచ్ ఆకుదారి వీరయ్య,ఎలేకేశ్వరం కాంగ్రెస్ నాయకుడు పర్తిరెడ్డి మహేశ్వర్ రెడ్డి, ఎల్కేశ్వరం మాజీ సర్పంచ్ కోడి పే సమ్మయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.త్వరలో గ్రామ సమస్యలను పరిష్కరిస్తామని, గ్రామ అభివృద్ధికి పాటుపడుతూ మంత్రి వివేక్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారని తెలిపారు .

## మైనర్ బాలిక మృతికి కారణమైన వ్యక్తి అరెస్ట్

**- కురవి ఎస్సై గండ్రాతి సతీష్**



**కురవి ఏప్రిల్ 23 సామాజిక తెలంగాణ):**

కురవి మండలం లో మైనర్ బాలిక మృతికి కారణమైన నిందితుడిని పోలీసులు అరెస్టు చేసినట్లు కురవి ఎస్సై గండ్రాతి సతీష్ తెలిపారు. కురవి ఎస్సై గండ్రాతి సతీష్ తెలిపిన వివరాల ప్రకారం, ఈ నెల 14-04-2026న ఒక మైనర్ బాలిక గడ్డి మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడి అనంతరం చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా, ఆమె 18-04-2026న చికిత్స పొందుతూ మృతి చెందింది. మరణానికి ముందు ఇచ్చిన వాంగ్మూలంలో బానోత్ కిరణ్ అనే వ్యక్తి కారణమని బాలిక పేర్కొనడంతో పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. దర్యాప్తులో నిందితుడు బాలికకు బంధువే అయినప్పటికీ, మారుపేర్లతో ఇన్స్టాగ్రామ్ ఐడి ద్వారా పరిచయం పెంచుకుని తను మల్లా రెడ్డి కాలేజీ విద్యార్థి అని నమ్మించి ప్రేమ పేరుతో ఆమెను వంచించినట్లు తేలింది కానీ ఇప్పటికే వివాహం జరిగి ఇద్దరు పిల్లలు ఉన్న విషయం దాచిపెట్టినట్లు మరియు నిందితుడు వరుసకు అన్న అవుతాడు అని తెలుసుకున్న తరువాత బాలిక నిందితుడు ని దూరం పెట్టేందుకు ప్రయత్నించగా, నిందితుడు తన దగ్గర ఉన్న కాల్ రికార్డింగ్స్ బయటపెడతానని, పరువు తీస్తానని బెదిరించిగా ఒత్తిడిని తట్టుకోలేక బాలిక గడ్డి మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడి మృతి చెందినట్లు పేర్కొన్నారు. అదే విధంగా, నిందితుడు గతంలో కూడా తాను లాయర్ అని చెప్పి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకి సంబంధించి పోక్సో కేసు లో శిక్ష పడ్డ నిండుతుడు కి హైకోర్టు లో బెయిల్ ఇప్పిస్తా అని నిందితుడి తండ్రి నుండి సుమారు 12 లక్షలు రూపాయలు కూడా తీసుకున్నట్లు మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కి సంబంధించి బంగారు చాన్ దొంగతనం కేసులో నిండుతుడి ప్రమేయం ఉన్నట్లు తేలినది. ప్రస్తుతం నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు, కేసుపై మరింత దర్యాప్తు కొనసాగుతున్నట్లు కురవి ఎస్సై గండ్రాతి సతీష్ తెలిపారు.

## మేడ్చల్ జిల్లా మీడియా కమిటీ కలెక్టర్ మనో చౌదరి మర్యాద పూర్వక కలయిక.



**కూకట్పల్లి సామాజిక తెలంగాణ.**

మేడ్చల్ జిల్లా మీడియా కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ మనో చౌదరిని మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం కలెక్టరేట్ లోని ఆయన చాంబర్లో కలిసి సత్కరించారు. జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లను మంజూరు చేయాలని కోరడం జరిగింది. ఇందుకు స్పందించిన ఆయన జీవో మేరకు తప్పనిసరిగా అర్హులందరికీ అందజేస్తామని తెలిపారు. ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పారదర్శకంగా జర్నలిస్టులను గుర్తించాలని కోరారు. కార్యక్రమంలో అక్రిడిషన్ కమిటీ సభ్యులు మోతే వెంకట్ రెడ్డి, గడ్డమీది బాలరాజు, రామారావు రవి, , సునీల్, ప్రసాద్, భూపాల్, రాజేష్ రెడ్డి, యూసుఫ్ దిన్, అబుద్ స్వామి, జిల్లా పౌర సంబంధాల అధికారిని స్వర్ణలత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి కృపా కటాక్షాలు భక్తులందరిపై సంపూర్ణంగా ఉండాలి : బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్.



**కుత్బుల్లాపూర్ సామాజిక తెలంగాణ.**

రంగారెడ్డినగర్ డివిజన్ ఆదర్శ నగర్ లోని శ్రీశ్రీశ్రీ అలర్మేల్ మంగా పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం 28వ వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలకు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్యఅతిధిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి కృపా కటాక్షాలు భక్తులందరిపై సంపూర్ణంగా ఉండాలన్నారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, నాయకులు చంద్రశేఖర్, నాగభూషణం, రవికుమార్, ఎర్వ సాయికిరణ్ (బంటి), శ్రీను, శివలాల్, జల్దా లక్ష్మీనాథ్, ఓంకార్ రెడ్డి, క్రాంతి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికుల మహా ధర్నాకు మద్దతు తెలిపిన మాజీ మంత్రి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్





**ఏప్రిల్ 23 రాణిగంజ్ (సామాజిక తెలంగాణ)**

ఆర్టీసీ ని ప్రయివేట్ పరం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని మాజీమంత్రి, బి ఆర్ ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం సికింద్రాబాద్ లోని రాణిగంజ్ డిపో వద్ద ఆర్టీసీ కార్మికులు నిర్వహించిన మహాధర్నాకు ఆయన హాజరై సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 92 సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన ఆర్టీసీ మనుగడను ప్రశ్నార్థకంగా మార్చేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని మండిపడ్డారు. సురక్షిత ప్రయాణానికి ప్రత్యేక గుర్తింపు పొందిన ఆర్టీసీ వేలాదిమంది ఉద్యోగుల శ్రమ, కృషి ఎంతో ఉందన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల డిమాండ్ లు న్యాయమైనవని, వాటిని పరిష్కరించి సమ్మెను విరమింప చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం లో ఆర్టీసీ ఉద్యోగుల పాత్ర ఎనలేనిదని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారం అయ్యే వరకు ఆర్టీసి ఉద్యోగులకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఎలెక్ట్రికల్ బస్సులను తీసుకొచ్చి ఉద్యోగ భద్రత లేకుండా చేస్తుందని మండిపడ్డారు. ఎలెక్ట్రికల్ బస్సులను ఆర్టీసీ ఉద్యోగులతో నడిపించాలని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తులను డ్రైవర్లుగా పెట్టి ఎలెక్ట్రికల్ బస్సులను ఎలా నడుపుతారని ప్రశ్నించారు. తెలంగాణ ప్రాంత ఉద్యోగుల ఉపాధిని దెబ్బతీయడానికా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకుంది? నగరంలోని రాణిగంజ్, గౌలిగూడ తదితర 5 ఆర్టీసీ డిపోలను ఎలెక్ట్రికల్ బస్సులకు చెందిన ప్రయివేట్ సంస్థలకు అప్పగించారని, ఎవడబ్బ సొమ్మని ప్రయివేట్ సంస్థలకు ఆర్టీసీ ఆస్తులను ధారాదత్తం చేస్తారని ధ్వజమెత్తారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వం లో విలీనం చేయాలని కేసీఆర్ ప్రభుత్వం క్యాబినెట్ లో తీర్మానించి గవర్నర్ కు పంపించడం జరిగిందని తెలిపారు. ఇంతలోనే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందని, ఖచ్చితంగా ప్రభుత్వం లో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న రెండు పి ఆర్ సి లను వెంటనే అమలు చేయాలన్నారు. రిటైర్ ఉద్యోగుల బకాయిలను కూడా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ ఉద్యోగులకు టార్గెట్ లు పెడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రభుత్వం ఎలెక్ట్రికల్ బస్సుల నిర్వాహకులకు ప్యాసెంజర్ లు లేకున్నా కిలో మీటర్ కు 56 రూపాయలు చొప్పున ఎలా చెల్లిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్టీసీ ఉద్యోగుల 32 డిమాండ్ లలో 29 ఆమోదించామని ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేయడం మాని ఆమోదించిన 29 డిమాండ్ లు ఏమిటో మీడియా ముఖంగా బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. బి ఆర్ ఎస్ పార్టీ ప్రోద్బలంతో నే ఆర్టీసీ ఉద్యోగులు సమ్మె చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మంత్రులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అలా మాట్లాడటానికి సిగ్గు ఉండాలని మండిపడ్డారు. ఎన్నికల మేనిఫెస్టో లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలనే ఆర్టీసీ ఉద్యోగులు ప్రభుత్వాన్ని అడుగుతున్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాడాలని, మీ వెంట మేమున్నాం అని భరోసా ఇచ్చారు. ధర్నాలో ఎమ్మెల్యే వెంట ఆర్టీసీ బి సి ఉద్యోగుల హైదరాబాద్ రీజియన్ గౌరవ అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్, డిపో గౌరవ అధ్యక్షుడు కోటేశ్వర్ గౌడ్, యూనియన్ నాయకులు సంపత్, రాజయ్య నాయర్, సురేష్, స్వరూప, పలువురు బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు .

## ఎంజెపిసి ఆధ్వర్యంలో ఉమెన్ డెవలప్మెంట్ సెంటర్లో ఘనంగా చలివేంద్రం ప్రారంభం - కెవి నరసింహ

**మక్తల్ ఏప్రిల్ 23 (సామాజిక తెలంగాణ)**

గురువారం ఉదయం 10 గంటల ప్రాంతంలో నారాయణ పేట జిల్లా మాగనూర్ మండలం కొల్పూర్ గ్రామంలో ఉమెన్ డెవలప్మెంట్ సెంటర్లో (ఎంజెపివిసి )ఆధ్వర్యంలో చలివేంద్రం కార్యక్రమం ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోల్పూర్ గ్రామ సర్పంచ్ ముద్దు రాములు హాజరు కావడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ ఎం జె పి వి సి ఆధ్వర్యంలో ఇంకా ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు ముందు ముందు చేయాలని కొనియాడారు అలాగే ఉమెన్ డెవలప్మెంట్ సెంటర్ సూపర్వైజర్ మహాదేవి మాట్లాడుతూ (ఎం జె పి వి సి) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ చలివేంద్ర కార్యక్రమం మా సెంటర్ కు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు అలాగే ఇంకా ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేయాలని అన్నారు అలాగే స్వామి గౌడ్ మాట్లాడుతూ (ఎం జె పి వి సి)





అనేది రానున్న కాలంలో గ్రామాల నుండి మండలం జిల్లా రాష్ట్ర స్థాయి దేశస్థాయిలో విస్తరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిమ్మన్న మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే వారధి కమిటీ సమాజాన్ని చైతన్య పరిచే చాలా మంచి కార్యక్రమాలు చేస్తుందని కొనియాడారు ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులకు శాలువాలతో సన్మానిస్తూ స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది ఈ



కార్యక్రమంలో మహాత్మ జ్యోతిబాపూలే వారధి కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు కేవి నరసింహ కోల్పూర్ గ్రామ సర్పంచ్ ముద్దు రాములు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ నహీర పవిత్ర ఉమెన్ డెవలప్మెంట్ సెంటర్ సూపర్వైజర్ మహదేవి పుట్టి వెంకటేష్ తిరుమలేష్ స్వామి గౌడ్ శేఖర్ మోసిన్ గాయిత్రి వార్డ్ మెంబెర్ శిరీష శంకర్ రాధికా తదితరులు పాల్గొని చలివేంద్రం ప్రారంభం కార్యక్రమం విజవంతం చేశారు

## నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే జారె

**దమ్మపేట (సామాజికతెలంగాణ) ప్రతినిది ఏప్రిల్ 22**

అశ్వారావుపేట నియోజక వర్గ పర్యటనలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అశ్వారావుపేట మండలం నారాయణపురం గ్రామంలో శ్రీరామ సహిత వీరవెంకట సత్యనారాయణ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట, కోదండరామ ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు అన్నపురెడ్డిపల్లి గ్రామం లో బాల్యపూర్ణ పూజా కార్యక్రమం అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో వచ్చే నెల ఒకటవ తారీఖు నుంచి జరగనున్న మహాకుంభాభిషేకాన్ని పురస్కరించుకొని నిర్వహించిన బాల్యపూర్ణ ఏర్పాటు పూజా కార్యక్రమంలో సతీసమేతంగా పాల్గొన్నారు దమ్మపేట మండలం రాచూరుపల్లి గ్రామపంచాయతీలో వినియోగంలోకి వచ్చిన 20 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులను ఎంపిక చేసి అందజేశారు అనంతరం అదే గ్రామంలో స్థానికంగా నిర్వహించిన గండికోట కన్నారావు కోటమ్మ దంపతుల మనవరాలు రుక్మిణి కనకదుర్గ ఓణీల వేడుక మరియు దీక్షిత్ నాగకృష్ణ పంచల వేడుకల్లో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు





అశ్వారావుపేట మండలం అచ్యుతాపురం గ్రామంలో నిర్మాణంలో ఉన్న 33/11 విద్యుత్ సబ్‌స్టేషన్ చివరి దశ పనులను పరిశీలించారు నియోజకవర్గ కేంద్రంలోని డ్రైవర్స్ కాలనీలో స్థానిక యువకుల ఆధ్వర్యంలో నిర్వహించిన డిసిసిఎల్ క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమాలలో ఆయా మండలాల ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు మండల అధికారులు స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మెకు భారతీయ మజ్దూర్ సంఘం సంపూర్ణ మద్దతు

**-కార్మికుల వేతన సమస్యలు,ఉద్యోగ భద్రత,అధిక పని భారం వంటి ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలి.**

**-బిఎంఎస్ జిల్లా కార్యదర్శి తొర్తి శ్రీనివాస్**



(కరీంనగర్ జిల్లా బ్యూరో/సామాజిక తెలంగాణ పత్రిక)ఏప్రిల్-23
ఆర్టీసీ కార్మికుల సమ్మె తెలంగాణ వ్యాప్తంగా 2వ రోజు కొనసాగుతుంది.కరీంనగర్ జిల్లా లోని 1వ,2వ డిపోలో పనిచేస్తున్న ఆర్టీసీ కార్మికులు తమ న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం చేస్తున్న ఈ సమ్మెకు జిల్లా అధ్యక్షులు పసుల శ్రావణ్ అధ్వర్యంలో పూర్తిగా మద్దతు తెలపడం జరిగింది.ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని,కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ట్రేడ్ యూనియన్ల పై ఆంక్షలు ఎత్తివేసి,గుర్తింపు సంఘాల ఎలక్షన్లు నిర్వహించాలని,సంస్థలో పనిచేస్తున్న డ్రైవర్లు,కండక్టర్లు మరియు ఇతర సిబ్బంది ఎన్నో సంవత్సరాలుగా వేతన సమస్యలు,ఉద్యోగ భద్రత లోపం,అధిక పని భారం వంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బిఎంఎస్ జిల్లా కార్యదర్శి తొర్తి శ్రీనివాస్ తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం వెంటనే స్పందించి,కార్మిక సంఘాలతో చర్చలు జరిపి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.కార్మికులపై ఎలాంటి అణచివేత చర్యలు తీసుకోవద్దని హెచ్చరించారు.ప్రభుత్వ నిర్లక్ష్యర వైఖరి కొనసాగితే,ఈ ఉద్యమం మరింత ఉధృతమై రాష్ట్రవ్యాప్తంగా కార్మిక ఉద్యమంగా మారే అవకాశం ఉందని బిఎంఎస్ స్పష్టం చేసింది.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నక్క అరుణ్,దిలీప్,వినయ్,సాయి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గిరిజన మహిళ డిగ్రీ కళాశాలలో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక వారోత్సవాలు





దేవరకొండ /సామాజిక తెలంగాణ /ఏప్రిల్ 23,
దేవరకొండ పట్టణంలో గల తెలంగాణ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో ప్రభుత్వ నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సంక్షేమరోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థినిల తల్లిదండ్రులకు విద్యార్థినిల ప్రగతి గురించి విద్యార్థినిలకు ఉండే ఉద్యోగ అవకాశాల గురించి కళాశాల అడ్మిషన్ల గురించి తల్లిదండ్రులకు ప్రిన్సిపల్ డాక్టర్ హరిప్రియ వివరించారు. కళాశాలలో డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు వివిధ కంపెనీల నుండి ఎన్నికైన విద్యార్థినీలకు ఆఫర్ లెటర్స్ ను తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థినిలకు ప్రిన్సిపాల్ అందజేయడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా డాక్టర్ రవి నాయక్ ఆర్.ఎం.పి పాల్గొన్నారు. అధ్యాపక బృందం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కమిటీ సభ్యులు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే బాలు నాయక్



దేవరకొండ/ సామాజిక తెలంగాణ /ఏప్రిల్ 23,
దేవరకొండ మండలంలోని రత్య తండాలో గురువారము ఎమ్మెల్యేబాలు నాయక్ ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని ప్రతి అర్హుడైన కుటుంబానికి గృహ సౌకర్యం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఇందిరమ్మ ఇళ్ల పథకం ఇల్లులేని ప్రతి పేద కుటుంబానికి ఇవ్వడం జరుగుతుందని ఇలాంటి పథకాలు ద్వారా పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఎమ్మెల్యే అన్నారు. లబ్ధిదారులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఇల్లు లేక ఇబ్బంది పడుతున్న తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం సంతోషంగా ఉందని ఇందిరమ్మ గృహప్రవేశం చేసిన ఇంటి యజమానులు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు ముఖ్య నాయకులు సర్పంచులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీల పట్ల కేంద్రానిది సవతి తల్లి ప్రేమ

**-బీసీ నేత ధనుంజయ నాయుడు ధ్వజం**



సూర్యాపేట/సామాజిక తెలంగాణ న్యూస్/ఏప్రిల్ 23
జనగణనలో బీసీ ప్రస్తావన చేయకుండా కేంద్ర ప్రభుత్వం బీసీల పట్ల సవతి తల్లి ప్రేమ కనపరుస్తుందని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు
గురువారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా కేంద్రంలో బీసీ ముఖ్య నాయకులైన బూర వెంకటేశ్వర్లు ఎండి గౌస్ పాషా పెంద్ర కృష్ణ ఐతరాజు లింగయ్యలతో కలిసి బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కార్యాలయం బొమ్మగాని ధర్మబిక్షం భవన్ లో పాత్రికేయులతో మాట్లాడుతూ.
బీసీ సామాజిక వర్గానికి చెందిన ప్రధానమంత్రిని అని చెప్పుకుంటున్న నరేంద్ర మోడీ నిజానికి బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కాదని తను మొదటిసారి గుజరాత్ ముఖ్యమంత్రిగా పని చేసినప్పుడు అతని కులం ఓసి సామాజిక వర్గానికి చెందినదని తను అధికారంలోకి వచ్చిన తరువాత తన అధికారాన్ని ఉపయోగించుకొని తన కులాన్ని బీసీ సామాజిక వర్గానికి మార్పిడి చేసుకున్నారని అందువల్ల నరేంద్ర మోడీకి బీసీల పట్ల ప్రేమ లేదని బిజెపి కూడా అగ్రవర్ణాల పార్టీగా ముద్ర పడిపోయిందని అందువల్లనే జనగణ లో కులగణన చేయకుండా అడ్డుకుంటున్నారని అందుకని బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపట్టనున్నామని ఆయన తెలియజేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీని మరియు ప్రభుత్వాన్ని నడిపించేది ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ అనేది జగద్వితమని ఆయన అగ్రకుల మను భావజాలంతో ఏం చెప్పినా నరేంద్ర మోడీ అదే చేస్తారని భారతదేశాన్ని ముక్కలు చేయడమే ఆర్ఎస్ఎస్ ఆలోచన విధానమని గత ఎనిమిది దశాబ్దాలుగా బీసీలను ఓట్లు వేసే మిషన్లుగా మాత్రమే చూస్తున్నారని కానీ బీసీల్లో చైతన్య వచ్చి మేము ఓట్లు వేయడానికి తప్ప అధికారం చేపట్టడానికి పనికిరామా అని ప్రశ్నించే స్థాయికి వచ్చారని అందువల్లనే తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల కాలంలో కేంద్రంలో రాష్ట్రాల్లో ఉన్న పార్టీలు బీసీలను మోసం చేసి 42% రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి కేవలం 21 శాతానికే పరిమితం చేసినా రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ ఎన్నికల్లో 56% సీట్లను మున్సిపాలిటీలో 61% బీసీలు గెలుపొందారని ఇది హర్షించదగ్గ పరిణామం అని ఆయన అన్నారు త్వరలో కేంద్ర ప్రభుత్వం చేపట్టే జన గణనలో కుల గణన అంశాన్ని చేర్చి జనాభా దామాషా ప్రకారం చట్టసభలోను విద్యా ఉపాధి ఉద్యోగ రంగాల్లోనూ బడ్జెట్లోనూ రిజర్వేషన్ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు .

## జలసాధన సమితి వ్యవస్థాపకుడు అడవి సుసృష్టి కర్త దుచ్చర్ల సత్యనారాయణ పై కర్రలతో దాడి. మోతె



సామజిక తెలంగాణ న్యూస్ ఏప్రిల్ 23(ప్రతినిది)
ఆర్కే నాయక్ హుటాహుటిన సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు. మోతె (మం) రాఘవాపురం లోని ఆయన 70 ఎకరాల చిట్టడవిలో ఘటన. తలకు బలమైన గాయం, పరిస్తితి విషమం... రాఘవాపురం గ్రామ శివారు లో అడవి సృష్టి కర్త జలసాదన సమతి అధ్యక్షులు దుసర్ల సత్యనారాయణ పై సుమారు 8 మంది గొర్ల కాపరులు దాడి చేసి నాట్లు సమాచారం.. వివరలోకి వెలితే స్థానికులు మరియు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం నాడు తాను సృష్టించిన 70 ఎకరాల అడవిలో గొర్లల కాపర్లు మేత కోసము రావడంతో అడవిలో రావద్దు అని అడ్డుగా రావడంతో దాడి జరిగినట్లు తెలిసినది కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న మోతె పోలీసులు. .తెలిపారు

## ఆర్టీసీ సమ్మెకు సంఘీభావం తెలిపిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కుషాయిగూడ, ఏప్రిల్ 23 (సామజిక తెలంగాణ
కుషాయిగూడ డిపోలో గురువారం జరిగిన ఆర్టీసీ కార్మికుల సమ్మెకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సంఘీభావం తెలిపారు.ఆయన మాట్లాడుతూ, "కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారం కార్మికుల డిమాండ్లను నెరవేర్చాలి. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి. లేనిపక్షంలో సకలజనుల సమ్మెకు దిగుతాం" అని హెచ్చరించారు.కార్యక్రమంలో ఆర్టీసీ కార్మికులు, టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనుల ప్రారంభం



కల్వకుర్తి, ఏప్రిల్ 23 (సామజిక తెలంగాణ
కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్‌పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ గురువారం రూ.3 కోట్లతో చేపట్టిన రోడ్ విస్తరణ, కాలువ, డివైడర్ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో కల్వకుర్తి పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తాం" అని అన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రతినిధి చీమ్ముల శ్రీకాంత్ రెడ్డి, వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థుల అభివృద్ధికి తల్లిదండ్రుల పాత్ర కీలకం: కలెక్టర్





మహబూబాబాద్, ఏప్రిల్ 23 సామజిక తెలంగాణ
ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో గురువారం పేరెంట్స్--టీచర్స్ మీటింగ్ జరిగింది.జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ముఖ్య అతిథిగా పాల్గొని, "ప్రతి విద్యార్థి చదువుతోనే గొప్ప స్థాయికి చేరుకోవాలి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమన్వయం అవసరం. పిల్లలకు నైపుణ్యం ఉన్న సబ్జెక్టులో పట్టు పెంచేలా చర్యలు తీసుకోవాలి" అని సూచించారు.ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం వంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, చదువుతో పాటు క్రీడలు, నైతిక విలువలు నేర్పాలని తల్లిదండ్రులకు సూచించారు.కలెక్టర్ తరగతి గదులు, లైబ్రరీ, మరుగుదొడ్లు, తాగునీటి వసతులను పరిశీలించి, విద్యార్థుల హాజరు శాతం పెంచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపాలని ఆదేశించారు.కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీమన్నారాయణ రెడ్డి, ఎంఈఓ, ఎంపీడీఓ, స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అరెపల్లి పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవం



అరెపల్లి, ఏప్రిల్ 23సామజిక తెలంగాణ
అరెపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం వార్షికోత్సవాలు ఘనంగా జరిగాయి.కార్యక్రమానికి ప్రధాన ఉపాధ్యాయుడు రవీందర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఉపాధ్యాయులు ఓంకార్, సర్పంచ్ గారిడే లక్ష్మీ, ఉప సర్పంచ్ లోమిత రమ్య, పాలకవర్గ సభ్యులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.జర్నలిస్టు గోరుపాటి శంకర్ విద్యార్థులకు విద్య ప్రాముఖ్యత, సామాజిక బాధ్యతలు వివరించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సాహపరిచాయి.

## ఆర్టీసీ సమ్మెకు సిపిఐ మద్దతు




**కల్వకుర్తి, ఏప్రిల్ 23 సామజిక తెలంగాణ ) :**
ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో పోరాటాలను ఉధృతం చేస్తామని సిపిఐ కల్వకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి పులిజాల పరశురాములు హెచ్చరించారు.కల్వకుర్తి పట్టణంలో గురువారం ఆయన మాట్లాడుతూ, "ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి. షెడ్యూల్డ్ యూనియన్లపై ఆంక్షలు తొలగించి గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలి. ఆగిపోయిన రెండు వేతన సవరణలను అమలు చేసి, ప్రయాణికుల సౌకర్యార్థం కొత్త బస్సులను కొనుగోలు చేయాలి" అని డిమాండ్ చేశారు.ఆర్టీసీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మెకు సిపిఐ తాలూకా సమితి సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు ఆయన తెలిపారు.

## జేఈఈ మెయిన్స్‌లో మెరిసిన వెల్దండ విద్యార్థులు





**వెల్దండ, ఏప్రిల్ 23 సామజిక తెలంగాణ ) :**
వెల్దండ మండలంలోని చొక్కన్నపల్లి గ్రామానికి చెందిన కొమ్ము హన్సిక, మండల కేంద్రానికి చెందిన దాసరి అఖిల జేఈఈ మెయిన్స్‌లో ప్రతిభ కనబరిచారు.వారి తల్లిదండ్రులు కొమ్ము యాదమ్మ--నాగయ్య, లిదాసరి లింగమయ్య (బద్రి)లిలు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామస్తులు విద్యార్థులను అభినందిస్తూ, ఉన్నత చదువులు పూర్తి చేసి గొప్ప పదవులు చేపట్టి గ్రామానికి, జిల్లాకు, రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు తేవాలని ఆకాంక్షించారు.తల్లిదండ్రులు అందించిన అభినందనలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## రైతులకు లాభదాయక వంగడాలు అభివృద్ధి చేయాలి: కలెక్టర్




**నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 23 సామజిక తెలంగాణ ) :**
:జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గురువారం పాలెంలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో జరిగిన వ్యవసాయ పరిశోధన--విస్తరణ సలహా సంఘ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "రైతుల సమస్యలకు శాస్త్రవేత్తలు, అధికారులు సమన్వయంతో పరిష్కారాలు కనుగొనాలి. వాతావరణ మార్పులను తట్టుకునే పంటలు, లాభదాయక వంగడాలను అభివృద్ధి చేయాలి. పర్యావరణానికి అనుకూలమైన పద్ధతులను అవలంబించాలి" అని సూచించారు.ప్రాంతీయ కేంద్ర సంచాలకుడు డా. ఎల్. కృష్ణ వరి, వేరుశనగ, సెనగ పంటల్లో సాధించిన పురోగతిని వివరించారు. ఆర్ఎన్ఆర్ 25105, 31479 వంటి అధిక దిగుబడి వరి వంగడాల ప్రాధాన్యతను చెప్పారు. డా. బలరాం చలి, ఎండలను తట్టుకునే పంట రకాల అభివృద్ధి, ప్రత్యామ్నాయ పంటల విస్తరణపై దృష్టి సారించాలని సూచించారు.శాస్త్రవేత్తలు భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం, చిరుధాన్యాల ప్రోత్సాహం, డిజిటల్ వ్యవసాయం ప్రాధాన్యతను వివరించారు. రైతు విజ్ఞాన కేంద్రాలు సాంకేతిక పరిజ్ఞానం గ్రామస్థాయికి చేరేలా చేస్తున్న కృషిని వివరించారు.ఈ సమావేశంలో 200కి పైగా శాస్త్రవేత్తలు, 12 జిల్లాల అధికారులు, నాబార్డ్, ఐకార్ ప్రతినిధులు పాల్గొని 2026--27 వ్యవసాయ ప్రణాళికలకు కీలక సూచనలు అందించారు.

# గ్రామీణ యువతలో దాగిఉన్న ప్రతిభను వెలికితీయాలి

**ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి**
**27 ఏళ్లుగా పేదవారికి అంకితభావంతో సేవలందిస్తున్నాం...**
**ఎమ్మాస్ మినిస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రెవరెండ్ డాక్టర్ బీసీ పాల్**
**కుర్మిద్దలో శిక్షణ పొందిన యువతకు సర్టిఫికెట్ ల ప్రధానం**

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 23 సామజిక తెలంగాణ )**
గ్రామీణ ప్రాంతాల్లోని యువతకు శిక్షణ ఇచ్చే ప్రోత్సహిస్తే అద్భుతాలను సృష్టిస్తారని వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాలని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. యాచారం మండలం కుర్మిద్ద గ్రామంలోని యంబి కర్మెల్ ప్రార్థనా మందిరంలో గత మూడు సంవత్సరాలుగా యువతీ యువకులకు ఉచితంగా అందిస్తున్న స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా పూర్తి కావడంతో గురువారం సర్టిఫికెట్‌ల ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్ రెడ్డి రంగారెడ్డి శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు సర్టిఫికేట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామీణ యువతలో నైపుణ్యాలను పెంపొందించేందుకు ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఇంగ్లీష్ మరియు కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో అవసరమని, ఈ శిక్షణతో యువతకు ఉద్యోగ అవకాశాలు మెరుగవుతాయని తెలిపారు. ప్రతి గ్రామంలో ఇలాంటి శిక్షణ కేంద్రాలు ఏర్పాటు కావాలని




ఆకాంక్షిస్తూ, ప్రభుత్వ పరంగా అవసరమైన సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. శిక్షణ పొందిన యువత తమ జీవితాల్లో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఇలాంటి ఉచిత కంప్యూటర్ శిక్షణలు భవిష్యత్తులో మరిన్ని నిర్వహించాలని సూచించారు. అనంతరం చర్చి పాస్టర్, సంఘస్తులను ఎమ్మెల్యే అభినందించారు. అంతకుముందు అంబేద్కర్ జయంతి సందర్భంగా డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యాచారం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ నీలం శ్రీవిద్య శ్రీరాములు, ఏసిపి కేవీపీ రాజు, సీనియర్ పాస్టర్ రెవరెండ్ జి.డేవిడ్ రాజ్, పాస్టర్ కె.దినాకర్, పాస్టర్ కె.రవీందర్, మాజీ ఉపసర్పంచ్ గోపాలి జోసెఫ్, సంఘం సీనియర్ సభ్యులు కల్లేపల్లి సోమలింగం, పి.పౌలు, జి.లక్ష్మయ్య, జి.రవికుమార్, ఎం.రామచంద్రి, కె.మహేందర్, కె. జాన్, బి.శ్యామ్, పి. రమేష్, టి.కిరణ్, జి.దేవదాస్, జి.కిరణ్, జి.మహేందర్, పి.గణేష్, పి.రమేష్, ఎం.మహేందర్, కె.లాజర్, కె.కృష్ణ, గ్రామ పాలకవర్గ సభ్యులు, సంఘస్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. 27 ఏళ్లుగా పేదవారికి అంకితభావంతో సేవలందిస్తున్నాం.. ఎమ్మాస్ మినిస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రెవరెండ్ డాక్టర్ బీసీ పాల్ కందుకూరు ప్రాంతంలో ఎమ్మాస్ మినిస్ట్రీస్ గత 27 సంవత్సరాలుగా పేదవారి అభివృద్ధి కోసం నిరంతర సేవలు




అందిస్తున్నట్లు సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రెవరెండ్ డాక్టర్ బీసీ పాల్ తెలిపారు. సమాజంలోని పేద మరియు వెనుకబడిన వర్గాల జీవితాలను మెరుగుపరచడమే లక్ష్యంగా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎమ్మాస్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ శిక్షణ, ఉచిత కంప్యూటర్ విద్య, ఉచిత వైద్య శిబిరాలు వంటి పలు కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. అదనంగా, అనాధ పిల్లల కోసం అనాధాశ్రమాన్ని ఏర్పాటు చేసి వారికి ఆశ్రయం కల్పిస్తూ, వారి భవిష్యత్తును నిర్మించేందుకు కృషి చేస్తున్నారు. యాచారం మండలం కురుమిద్ద గ్రామంలో కూడా సంస్థ సేవలను విస్తరించింది. అక్కడ అనాధ పిల్లల కోసం ప్రత్యేక అనాధాశ్రమం ఏర్పాటు చేయడంతో పాటు, ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రం మరియు స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమాల ద్వారా గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించడమే లక్ష్యమని డైరెక్టర్ బీసీ పాల్ వివరించారు. అలాగే, మహిళల ఆర్థిక స్వావలంబన కోసం కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను కూడా ప్రారంభించామని ఆయన తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను విస్తరించి, బీదవారి అభివృద్ధికి తమవంతు సహకారం కొనసాగిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏమ్మాస్ మినిస్ట్రీస్ వైస్ ప్రెసిడెంట్ రెవరెండ్ డాక్టర్ ఎస్.దేవకుమార్, క్రిస్టఫర్ సత్యరాజ్, ట్రెజరర్ కె.ఆనంద్ ప్రేమ్ రాజ్, తదితరులున్నారు.

# భగీరథ మహర్షి జయంతి సందర్భంగా బైక్ ర్యాలీ

**సామాజిక తెలంగాణ టేక్మాల్ ప్రతినిధి**
మెదక్ జిల్లా టేక్మాల్ మండలం ఎల్లంపల్లి గ్రామ మరియు వెంకటాపూర్ గ్రామ ఉప్పర సగర బంధువులతో కలిసి మండల టేక్మాల్ మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ భగీరథ మహర్షి జయంతి సందర్భంగా బైక్ ర్యాలీ తీసి మరియు ఫోటోకు పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం టేక్మాల్ మండల అధ్యక్షులు ఉప్పరి నవీన్ సగర మరియు ఎల్లంపల్లి గ్రామ అధ్యక్షులు ఓంకార్ మాట్లాడుతూ తపస్వి శ్రీశ్రీశ్రీ భగీరథ మహర్షి తన కఠోర దీక్షతో ద్వివిపై ఉన్నటువంటి గంగను తన కఠోరమైన తపస్సుతో గంగను భూమి పైకి తెచ్చాడని అంతేకాకుండా పరోపకారానికి, దీక్షాదక్షతలకు మారుపేరు. సగర చక్రవర్తి మనుమడైన ఆయన, కపిల మహర్షి శాపానికి గురై భస్మమైన తన పూర్వీకుల (60 వేల మంది సగర పుత్రులు) ఆత్మలకు మోక్షం కల్పించడానికి, ఆకాశ గంగను భూమిపైకి తీసుకురావడానికి కఠోర తపస్సు చేశాడు. శివుని అనుగ్రహంతో గంగను భూమికి తెచ్చి, తన పూర్వీకుల అస్థికలను పవిత్రం చేసి, వారికి ఉత్తమ గతులు కల్పించాడని మరియు





నాటి కాలంలో ఉప్పర సగర ల పాత్ర చారిత్రాత్మక కట్టడాలలో గాని ఇంజనీర్ విభాగంలో గాని అత్యుత్తమ పాత్ర ఉందని అన్నారు ఉప్పర్లకు అదేవిధంగా సగరు ఉప్పర జాతిని బీసీ డీ నుండి బీసీఏలోకి ఇప్పుడున్నటువంటి ప్రభుత్వమే గాని ముందు ముందు వచ్చే ప్రభుత్వాలే గాని బీసీఏలో కలపాలని అన్నారు ఈ కార్యక్రమంలో సగర సంఘ మండల్ అధ్యక్షులు నవీన్ గ్రామ అధ్యక్షులు ఓంకార్ ఉపాధ్యక్షులు సాయిలు కార్యదర్శి ఆగమయ్య మెంబర్స్ నగేష్ ఆనంతులు సాయిలు పండరి ప్రవీణ్ మరియు ఉప్పర సగర బంధువులు పాల్గొన్నారు.

# జయ్ క్రికెట్ టోర్నీ విజేత ఎలిగేడు

**ఎలిగేడు, ఏప్రిల్ 23 సామజిక తెలంగాణ**
ఎలిగేడు మండల కేంద్రంలో పది రోజుల పాటు జరిగిన జయ్ క్రికెట్ టోర్నీ ఫైనల్‌లో ఎలిగేడు, శివపల్లి జట్లు తలపడ్డాయి.ఫైనల్ మ్యాచ్‌ను బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష ప్రారంభించారు. ఎలిగేడు జట్టు విజేతగా నిలిచి షీల్డ్‌తో పాటు రూ.10 వేల బహుమతి అందుకుంది. శివపల్లి జట్టు రన్నరప్‌గా నిలిచి రూ.5 వేల బహుమతి పొందింది.కార్యక్రమంలో సర్పంచ్ కప్పల ప్రవీణ్, ఉపసర్పంచులు ముంజం నరేశ్, అనిల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి, మాజీ



ఉపసర్పంచి కోరుకంటి వెంకటేశ్వరరావు, బూర్ల సత్యం, ఆర్గనైజర్లు బాసంపల్లి వినోద్‌కుమార్, గోస్కి అక్షయ్ కుమార్, అల్లి రమేశ్, క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# మంత్రి దామోదర రాజనర్సింహ సురేష్ శెట్టీకర్ పర్యటన

**సామాజిక తెలంగాణ టేక్మాల్ ప్రతినిధి**

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ మరియు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ శెట్టీకర్ బొడ్మట్పల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఉప్పు శంకరప్ప గారి సోదరుడు వినోద్ కుమార్ వివాహ వేడుకకు హాజరయ్యారు. మంత్రివర్యులు నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు.కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా ముచ్చటిస్తూ, వారి దాంపత్య జీవితం సుఖశాంతులతో నిండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్ , టేక్మాల్ మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సుబేదార్ మణికిషన్ , బొడ్మట్పల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఉప్పు శంకరప్ప , టేక్మాల్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ తిమ్మిగారి సుధాకర్ , మెదక్ జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు మజహార్ , జిల్లా



కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాగర్ , పోలీస్ కృష్ణ , టేక్మాల్ మాజీ సర్పంచ్ ఆకులపల్లి పాపయ్య గారు, టేక్మాల్ టౌన్ అధ్యక్షులు కిషోర్ , పులి సత్యం , ఉప్పు బసవరాజ్ , టేక్మాల్ ఉప సర్పంచ్ శంకరయ్య , కుమ్మరి ధనుజయ్య మరియు పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, సర్పంచ్‌లు, పార్టీ నాయకులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వివాహ వేడుక ఆనందోత్సాహ వాతావరణంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు శంకరప్ప, సర్పంచ్ తలారి అవినాష్, మాధవి నాగభూషణ్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, వార్డ్ మెంబర్ గడ్డం గోపాల్, చాకలి శివశంకర్, ఆందోల్ విట్టల్, మరియు గ్రామ పెద్దలు, గ్రామస్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# బెజ్జాలలో మంత్రాల నెపంతో దారుణ హత్య

**- కేసును చాకచక్యంగా ఛేదించిన జైపూర్ పోలీసులు. -**

**నలుగురు నిందితుల అరెస్ట్‌లి**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23, (సామాజిక తెలంగాణ),:**

జైపూర్ మండలంలోని బెజ్జాల గ్రామంలో మంత్రాలు చేస్తున్నాడనే అనుమానంతో ఒక వ్యక్తిని దారుణంగా హత్య చేసిన కేసును జైపూర్ పోలీసులు చాకచక్యంగా ఛేదించారు.ఈ కేసులో నలుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు జైపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా జైపూర్ ఏసిపి మాట్లాడుతూ బెజ్జాల గ్రామానికి చెందిన గుమ్ముల రాజం అదే గ్రామానికి చెందిన.. తమ కుటుంబానికి మంత్రాలు చేస్తున్నాడని, దానివల్ల తమకు మంచి జరగడం లేదని భావించిన గుమ్ముల తిరుపతి, గుమ్ముల వెంకటి, గుమ్ముల నర్సమ్మ, గుమ్ముల రాజబాపు పథకం ప్రకారం



హత్యకు పాల్పడ్డారని తెలియజేశారు. మంగళవారం రోజున సాయంత్రం గుమ్ముల రాజం శివాలయానికి వెళ్లి వస్తుండగా, బెజ్జాల గ్రామ శివారులోని జెట్టి రాజయ్య పొలం మూల మలుపు వద్ద గుమ్ముల తిరుపతి కాపు కాసి కర్రతో, బండరాయితో ముఖంపై కొట్టి దారుణంగా హత్య చేశాడు. అనంతరం మృతదేహాన్ని పక్కనే ఉన్న సుందిళ్ల ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ కాలువలో పడవేశాడు అని తెలియజేశారు. జైపూర్ సీఐ నవీన్ కుమార్ దర్యాప్తు చేయగా, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, మంచిర్యాల డీసీపీ భాస్కర్, రామగుండం సీపీ అంబర్ కిశోర్ ఝా సూచనల మేరకు పారిపోతున్న నిందితులను చాకచక్యంగా అదుపులోకి తీసుకుని నలుగురిని అరెస్టు చేశామని తెలియజేశారు. హత్యకు ఉపయోగించిన కర్ర, బండరాయి మరియు ఒక బైక్ స్వాధీన పరుచుకున్నారు. నిందితులను న్యాయస్థానంలో హాజరుపరచి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు .

# రాష్ట్రస్థాయి చదరంగం పోటీలకు జీనియస్ చెస్ అకాడమీ క్రీడాకారులు




**పెద్దపల్లి, ఏప్రిల్ 23 ((సామాజిక తెలంగాణ),:**

పెద్దపల్లి అమర్చంద్ కళ్యాణమండపంలో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా అండర్-7, అండర్-11 చదరంగం పోటీలలో కరీంనగర్ జీనియస్ చెస్ అకాడమీ క్రీడాకారులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు.అండర్-7 విభాగంలో ఎం. సాన్విత, కే. అద్వైత, ఎన్. సాన్విత, శ్రీ హన్సిత్, కే. శ్రేయాన్స్, ఏ. శ్రేయాన్స్, అండర్-11 విభాగంలో ఎస్. నేహిత, జి. తన్వి, లక్ష్మీ నందిని, ఎన్. అశ్విన్, జటిన్ సిద్ధార్థ, సహర్ష్ రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు.జ్యోతి నగర్‌లో జరిగిన కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు కంకటి కనకయ్య అభినందిస్తూ, ఈనెల 26న హైదరాబాద్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ కంకటి అనూప్ కుమార్, కో-డైరెక్టర్ కంకటి సుజన్ కుమార్, అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి తాటిపల్లి సతీష్ బాబు, కోచ్‌లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉచిత మజ్జిగ వితరణ



**కరీంనగర్, ఏప్రిల్ 23((సామాజిక తెలంగాణ),:**

శ్రీ షిరిడి సాయి భక్త భజన మండలి ఆధ్వర్యంలో స్థానిక సివిల్ హాస్పిటల్ సమీపంలో గురువారం ఉచిత మజ్జిగ వితరణ జరిగింది.గౌరవ అధ్యక్షుడు నలుమాచు చంద్రశేఖర్ మాట్లాడుతూ, గత తొమ్మిది సంవత్సరాలుగా వేసవికాలంలో ప్రతి గురువారం పట్టణంలోని వివిధ ప్రదేశాల్లో దాహార్థుల కోసం మజ్జిగ వితరణ చేస్తున్నామని తెలిపారు. అధ్యక్షుడు దగ్గుల మధుసూదన్ దాతల సహకారంతో కార్యక్రమం కొనసాగుతోందని, ఈ గురువారం దాతలుగా వ్యవహరించిన ముద్దసాని శంకర్, రాణికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ రాచమడుగు వనజ వేణు మహేశ్వరరావు, మౌనిక, శివ, నరసయ్య, అనసూయ, పూర్ణ, సాయిరాం, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ ప్రారంభం

**ఆమనగల్లు, ఏప్రిల్ 23 (సామాజిక తెలంగాణ),:**

ఆమనగల్లు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఐదు పడకల డయాలసిస్ సెంటర్ మంజూరైనట్లు డీఎంహెచ్‌ఓ లలితాదేవి తెలిపారు.గురువారం నిర్మాణంలో ఉన్న సిహెచ్‌సి భవనాన్ని పరిశీలించిన ఆమె, త్వరలో నూతన భవనంలో డయాలసిస్ కేంద్రం ప్రారంభమవుతుందని చెప్పారు. దీంతో ఈ ప్రాంత రోగులకు ఊరట లభించనుంది.కార్యక్రమంలో మహేశ్వరం హాస్పిటల్ సూపరింటెండెంట్ నాగేందర్, ఆమనగల్లు సిహెచ్‌సి సూపరింటెండెంట్ నాగరాజు, వైద్యాధికారి మైమున, హెచ్‌ఈఓ తిరుపతి రెడ్డి, నర్సింగ్ ఆఫీసర్లు, ల్యాబ్ టెక్నీషియన్ వేణు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో హిందూ సమ్మేళనం కరపత్రాల పంపిణీ



**ఎలిగేడు, ఏప్రిల్ 23 ((సామాజిక తెలంగాణ),**

ఈనెల 26న ఎలిగేడు మండల కేంద్రంలో జరగనున్న హిందూ సమ్మేళనంకు ఆహ్వానిస్తూ గురువారం ధూళికట్ట, నర్సాపూర్ తదితర గ్రామాల్లో కరపత్రాలను ఇంటింటా పంపిణీ చేశారు.హిందువుల ఐక్యతను చాటేందుకు నిర్వహిస్తున్న ఈ సమ్మేళనంలో ప్రతి హిందూ సోదరులు, సోదరీమణులు పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, యువకులు, హిందూ సోదరులు పాల్గొన్నారు.;

# క్రికెట్ క్రీడాకారులకు టీషర్ట్ల అందజేత



**ఎలిగేడు, ఏప్రిల్ 23 ((సామాజిక తెలంగాణ),:**

యువత క్రీడల్లో రాణించడంతోపాటు క్రమశిక్షణతో ఉండేలా ప్రోత్సహించేందుకు గురువారం ఎలిగేడు క్రికెట్ క్రీడాకారులకు జీ స్కిల్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో టీషర్ట్లు అందజేశారు.సర్పంచ్ కప్పల ప్రవీణ్ చేతులమీదుగా టీషర్ట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ ముంజంపల్లి రమేశ్, బాసంపల్లి వినోద్, అడ్డగుంట తిరుపతి గౌడ్, బోయిని సతీష్, న్యాతరి పోచాలు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ కు వినతిపత్రం అందచేసిన ఆశా వర్కర్లు



**ఎలిగేడు, ఏప్రిల్ 23 ((సామాజిక తెలంగాణ),:**

తక్కువ జీతాలతో ఇబ్బందులు పడుతున్నామని, జీతాలను పెంచాలని కోరుతూ గురువారం ఆశా వర్కర్లు ఎలిగేడు సర్పంచ్ కప్పల ప్రవీణ్కు వినతిపత్రం అందజేశారు.సర్పంచ్ ప్రవీణ్ స్పందిస్తూ, “ఈ సమస్యను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు దృష్టికి తీసుకెళ్లి, ఆయన ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తాను” అని తెలిపారు.కార్యక్రమంలో ఆశా వర్కర్లు స్వప్న, పద్మ పాల్గొన్నారు.

# రాష్ట్ర రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**నిర్మల్ ఏప్రిల్ 23 (సామాజికతెలంగాణ),:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వాసవికన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతిని రాష్ట్ర పండుగ జీవో విడుదల చేసిన సందర్భంగా నిర్మల్ ఆర్యవైశ్య సంఘం తెలంగాణ రాష్ట్ర రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సంధ్బంగా వారు మాట్లాడుతూ...వాసవీ కన్యకా పరమేశ్వరి జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల ఆర్యవైశ్య సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయానికి కృతజ్ఞతలు తెలిపారు.

Printed published owned by P Venkataramana H No 150/2 Road no 4 Midhani colony injapur abdullapur met mandal Rangareddy dist TS 501510. printed At Kiran< printers H No 150/2 Road No 4 abdullapur met mandal Rangareddy dist Ts 501510.published from Podila Publications editor P Venkataramana RNi No Aptel/ 20011/39851 mobile no 9133399979/7330899979 email. Samajikanews10@gmail.com